నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 8-6-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 246 పేజీలు:6 వెల: రూ.1/-

భారత్‌లో 150 శాతం పెరిగిన డయాబెటిస్ కేసులు : ఐసీఎంఆర్

న్యూఢిల్లీ, జూన్ 7: భారత్‌లో పెరుగుతున్న మధుమేహం కేసులు ఆందోళన రేకెత్తిస్తుండగా డయాబెటిస్ నియంత్రణకు భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) తాజా మార్గదర్శకాలను జారీ చేసింది. కొవిడ్-19 కేసుల సంఖ్య మళ్లీ పెరుగుతుండటం గతంలో మధుమేహులపై కరోనా ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో ఐసీఎంఆర్ న్యూ గైడ్‌లైన్స్‌తో ముందుకొచ్చింది. ప్రపంచంలోనే వయోజనుల్లో మధుమేహ రోగులున్న రెండో అతిపెద్ద దేశంగా భారత్ అవతరించిందని, గత మూడు దశాబ్దాలుగా దేశంలో మధుమేహ రోగులు 150 శాతం పెరుగుతున్నారని ఐసీఎంఆర్ పేర్కొంది. డయాబెటిస్ నియంత్రణలో జీవనశైలి నిర్వహణ కీలకమని ఐసీఎంఆర్ వెల్లడించింది. మధుమేహ వ్యాధి నియంత్రణలో ఆహార నియమాలు, వ్యాయామం ప్రధాన పాత్ర పోషిస్తుందని అర్థం చేసుకోవాలని స్పష్టం చేసింది. బీపీ, బరువు, కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను నియంత్రణలో ఉంచుకుంటూ శరీర ఎదుగుదలకు సరైన పోషకాహారం తీసుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. మనం తీసుకునే కార్బోహైడ్రేట్లలో 70 శాతం కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ ఉండేలా చూసుకోవాలని కోరింది. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని చురుకుగా ఉంచడంతో పాటు స్థూలకాయం తగ్గించి హృద్రోగ ముప్పును తగ్గిస్తుందని తాజా మార్గదర్శకాల్లో ఐసీఎంఆర్ వెల్లడించింది.

దేశవ్యాప్తంగా తెలంగాణ పథకాలు అమలు చేయాలి.. జాతీయ రైతు నాయకుల సమావేశం తీర్మానం

హైదరాబాద్, జూన్ 7:దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలుచేయాలని జాతీయ రైతు నాయకుల సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో తెలంగాణలో రైతు సంక్షేమ పథకాలను దక్షిణ భారత రైతు సంఘాల సమాఖ్య సంఘం అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు వివరించారు. ఢిల్లీలో రాకాబ్‌గంజ్ గురుద్వారా సమావేశ మందిరంలో మంగళవారం రాష్ట్రీయ కిసాన్ మహాసంఘం జాతీయస్థాయి రైతు సంఘాల సమావేశం నిర్వహించారు. మూడు నల్ల చట్టాల ఉపసంహరణ, ఎంఎస్‌పీ గ్యారెంటీ చట్టం హామీల అమలు జరుగకపోవడంతో దీనిపై ప్రత్యేక ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి రైతు సంఘాలు శివకుమార్ కక్కాజీ అధ్యక్షతన సమావేశమయ్యారు. డబ్ల్యూటీవో నుంచి భారత్ వైదొలగాలని, రైతులను కాపాడాలని భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానం చేసింది

ఈ సమావేశంలో దక్షిణ భారత రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కోటపాటి నరసింహంనాయుడు పాల్గొని, ఉద్యమ కార్యాచరణకు తమ వంతు సహకారాన్ని ప్రకటించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న రైతు బంధు , రైతు బీమా, 24/7 ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, కనీస మద్దతు ధరతో మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న విధానాన్ని సమావేశంలో పాల్గొన్న వారికి, వివరించారు. అన్ని రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు తెచ్చేలా ఒత్తిడి తేవాలని సమావేశం తీర్మానించింది. అవసరమైతే ఆయా రాష్ట్రాల్లో ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించింది. అలాగే, రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్న తెలంగాణ సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం ఆమోదించారు.

విశ్వాస పరీక్షలో నెగ్గిన బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్

న్యూఢిల్లీ, జూన్ 7:బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ విశ్వాస పరీక్షలో నెగ్గారు. బోరిస్‌పై సొంత పార్టీ సభ్యులే అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. పార్టీ గేట్ వ్యవహారంపై జాన్సన్ విమర్శలు ఎదుర్కొంటున్నారు. బోరిస్‌కు మద్దతుగా కన్జర్వేటివ్ పార్టీకి చెందిన 211 సభ్యులు ఓటు వేశారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా 148 మంది సభ్యులు ఓటు వేశారు.

అవిశ్వాస పరీక్షలో నెగ్గిన అనంతరం బోరిస్ జాన్సన్ మాట్లాడుతూ.. 59 శాతం మంది సభ్యులు తనకు మద్దతుగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ విజయం తనకు శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఇది చాలా సానుకూల, నిర్ణయాత్మకమైన ఫలితం అని తాను భావిస్తున్నట్లు జాన్సన్ తెలిపారు. ప్రధానంగా ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు.

2019లో బోరిస్ జాన్సన్ భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో డౌనింగ్ స్ట్రీట్‌లో జోరుగా పార్టీలు జరిగిన విషయం విదితమే. అయితే కోవిడ్ నియమావళిని ఉల్లంఘించి ఆ పార్టీలకు ప్రధాని బోరిస్ హాజరైనట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో విపక్ష ఎంపీలు బోరిస్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటించాయి.

అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్ , జూన్ 7:రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం ద్వారా.. గ్రామీణ ప్రాంతంలోని యువత చదువుతోపాటు, ఆరోగ్యం, క్రమశిక్షణతో ఉండేలా చూసేందుకు సీఎం కేసీఆర్ చేసిన ఆలోచన రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్నట్లు క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

మంగళవారం ఆయన జిల్లాలోని మహబూబ్‌నగర్ మండలం మాచన్ పల్లి గ్రామంలో రూ. 4 లక్షల 75 వేల వ్యయంతో ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామ యువతతో కలిసి ఉత్సాహంగా వాలీబాల్, కబడ్డీ ఆడారు.

అనంతరం పక్కనే ఉన్న కబడీ క్రీడా ప్రాంగణంలోకి చిన్నారులను పిలిచి కబడ్డీ ఆడించారు. చక్కగా రాణించిన చిన్నారులను శాలువాలతో సన్మానించి అభినందించారు.

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ..అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలనే సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు.

ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడమే కాకుండా, వాలీబాల్ గ్రౌండ్, షటిల్ గ్రౌండ్ తో పాటు, వాటికి అవసరమైన పోల్స్, ఇతర క్రీడా సామగ్రిని అందిస్తున్నామన్నారు.

క్రికెట్ కిట్లు కూడా ఇచ్చామన్నారు. గ్రామీణ యువత ఆటపాటలతో సంతోషంగా గడపాలన్నదే తమ లక్ష్యమని, అందులో భాగంగా వీటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

మహబూబ్ నగర్ జిల్లాలో 100% క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని, వీటన్నింటిపై ముఖ్యమంత్రికి నివేదిక అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు.

కొత్త క్రీడా పాలసీని తీసుకువచ్చి అన్ని క్రీడలలో సీఎం కప్ ను కూడా నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రతి క్రీడా ప్రాంగణం చుట్టూ మొక్కలతో ప్రహరీని నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

చరిత్రలో నేటినిజం

కం॥ 'రాజేంద్ర నాథు'నటనకు
రాజే ప్రస్తుతులు లా నర్క - రాగాత్ముడు
రాజే శ్లాఘింప - నటులు
రాజ కళ్యాణే పొగడుచు - ప్రజలు.

(జూన్ 8 నటుడు రాజేంద్రనాథ్ జయంతి...) -రాధశ్రీ
సెల్: 9494481210

గోదావరి జలాలతో హుస్నాబాద్ సస్యశ్యామలం : మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, జూన్ 7:జూన్ 12న గౌరవెల్లి రిజర్వాయర్ ట్రయల్ రన్‌తో గోదావరి జలాలు హుస్నాబాద్ నియోజక వర్గాన్ని ముద్దాడనున్నాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. గౌరవెల్లి ట్రయల్ రన్ పూర్తయితే.. హుస్నాబాద్ ప్రాంతమంతా గోదావరి జలాలతో సస్య శ్యామలం అవుతుందని మంత్రి పేర్కొన్నారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని పందిళ్ల గ్రామంలో మంగళవారం శ్రీ స్వయం భూరాజేశ్వర ట్రస్టు వాసవీ నిత్యాన్నదాన సత్రాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఓడితెల సతీశ్ తో కలసి మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పొట్లపల్లి శ్రీ స్వయం భూ రాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి ముర్రంశెట్టి రాములు తండ్రి పరితపించే వారని, ఆకలి అయిన వారికి అన్నం పెట్టి మంచి పేరు గడించారన్నారు.

పది మందికి ఉపయోగకరమైన సేవ చేస్తున్న స్వయంభూ రాజేశ్వర ట్రస్టు వాసవీ నిత్యాన్నదాన సత్రానికి శాశ్వత నిధిలో భాగస్వామిగా తన నెల వేతనాన్ని ట్రస్టుకు అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. హుస్నాబాద్‌లో రూ.10 కోట్లతో 50 పడకల మాతా, శిశు సంక్షేమ దవాఖానను ఏర్పాటు చేస్తామన్నారు. హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానలో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు.

నియోజకవర్గంలోని అన్ని తండాలకు త్వరలోనే రోడ్లు మంజూరు చేస్తామని హామీనిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనకుండా మిల్లర్లపై రైడింగ్ పేరిట వేధింపులకు గురి చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతులకు ఇబ్బందులు కలగకుండా వడ్లు కొనుగోళ్లు పూర్తి చేసిందన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో బండి సంజయ్ ఒకవైపు, రేవంత్ రెడ్డి మరోవైపు పాదయాత్రలు చేయడం విడ్డూరం గా ఉందన్నారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏఎన్ఎం సబ్ సెంటర్లను పల్లె దవాఖానలుగా త్వరలో అప్ గ్రేడ్ చేస్తామన్నారు.

కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ ఈఎన్‌సీ మురళి లేఖ

హైదరాబాద్, జూన్ 7:ఆంధ్రప్రదేశ్‌పై కేఆర్ఎంబీకి తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ ఈఎన్‌సీ మురళి లేఖ రాశారు. వెలుగొండ సొరంగం తవ్వకం మట్టిని శ్రీశైలంలోకి తరలించడంపై ఫిర్యాదు చేసింది. మట్టిని జలాశయంలోకి తరలించకుండా ఆపాలని ఈఎన్‌సీ కోరారు. ఏపీ ప్రభుత్వం నుంచి పూర్తి వివరాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రకాశం జిల్లా దోర్నాల మండలం కొత్తూరు నుంచి శ్రీశైలం బ్యాక్ వాటర్ నిలిచే కొల్లం వాగు వరకు వెలిగొండ ప్రాజెక్టు సొరంగం పనులు జరుగుతున్నాయి.సొరంగం లోపలి భాగంలో రెండో విడుత పనులు మొదలయ్యాయి. కార్మికులు, యంత్రాలు వెళ్లేందుకు మొదటి సొరంగం నుంచి భూగర్భంలో తవ్వుతున్నారు. ఈ క్రమంలో వచ్చే మట్టి, రాళ్ల వ్యర్థాలను కొల్లంవాగు వద్ద అటవీ ప్రాంతంలో డంప్ చేస్తున్నారు. రాత్రివేళ అక్కడి నుంచి లాంచీల్లోకి ఎక్కించి నదిలో కలిపేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. గత పది రోజులుగా పెద్ద ఎత్తున మట్టి వ్యర్థాలను నదీ జలాల్లో కలిపేసినట్లు సమాచారం.

శ్రీశైలం జలాశయం వాస్తవ నీటి నిల్వ సామర్థ్యం 308.60 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 215 టీఎంసీలకు పడిపోయింది. దాదాపు 92 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం కోల్పోయింది. ఇప్పుడు టన్నెల్ వ్యర్థాలు కూడా ప్రాజెక్టు దగ్గరలోనే కలుపుతుండడంతో పూడిక మరింత పెరిగి, నీటి నిల్వ సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉన్నది. ఈ క్రమంలో తెలంగాణ ఈఎన్‌సీ కేఆర్ఎంబీకి లేఖ రాశారు. సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

కరీంనగర్‌ను సుందరంగా తీర్చిదిద్దుతాం : మంత్రి గంగుల

కరీంనగర్ , జూన్ 7(నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ నగరాన్ని ఆధునీకరించి సుందరంగా తీర్చిదిద్దేలా సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమాలాకర్ అన్నారు. మంగళవారం నగరంలోని కోతి రాంపూర్ డంపింగ్ యార్డ్(బయో మైనింగ్) పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోతిరాంపూర్‌లో 1980-82 కాలంలో డంపింగ్ యార్డ్ కోసం 9ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు.

ఈ డంపింగ్ యార్డులో సుమారుగా 2.5 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందన్నారు. నిత్యం కరీంనగర్ పట్టణంలోని ఇంటింటా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తీసుకొస్తున్నారని, దీని ద్వారా వెలువడే కాలుష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు.

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాబోయో కాలంలో డంపింగ్ యార్డు కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డంపింగ్ యార్డును మరోచోటికి తరలించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అందులో భాంగంగా 2.50 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ప్రణాళిక ప్రకారం రూ.16. 50 కోట్లతో చెత్త తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.

డంప్ యార్డు తొలగింపు ద్వారా కరీంనగర్ పట్టణం మరింత సుందరంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, నగర మేయర్ వై సునీల్ రావు, జిలా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్,మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో సంక్షోభం ఉన్నా.. తెలంగాణలో విద్యుత్ కాంతులు : ట్రాన్స్‌కో సీఎండీ

హైదరాబాద్, జూన్ 7:దేశమంతా విద్యుత్ సంక్షోభం ఉన్నా.. తెలంగాణ మాత్రం విద్యుద్దీప కాంతుల్లో వెలిగిపోతుందని ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ ప్రాంగణంలో మంగళవారం తెలంగాణ విద్యుత్ ఇంజినీర్ల అసోసియేషన్ (టీఈఈఏ) ఆధ్వర్యంలో 'కరంటోళ్ల సంబురాలు' నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు కొందరు విద్యుత్ సంక్షోభం వస్తుందన్నారనీ, సీఎం కేసీఆర్ మార్గనిర్దేశం, అందరి సహకారంతో రాష్ట్రమంతా నేడు 24 గంగటల నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు.

పవర్ జనరేషన్, ట్రాన్స్‌మిషన్, పంపిణీలో దేశంలో అగ్రగామిగా ఉన్నామన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో 2012 యూనిట్లతో దేశంలోనే ప్రధానమైన రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. అందరు కలిసికట్టుగా పని చేస్తున్నందునే ఇది సాధ్యమైందన్నారు. తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోనూ సీఎం కేసీఆర్ గొప్ప మనసుతో పీఆర్సీకి ఒప్పుకున్నారన్నారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదని, తప్పకుండా మంచి పీఆర్సీ ఇస్తారని భరోసా ఇచ్చారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణత్యాగాలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందన్నారు.

ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన సీఎం కేసీఆర్‌తో పనిచేసే అవకాశం రావడాన్ని విద్యుత్ ఉద్యోగులు జీవితాంతం గుర్తుపెట్టుకోవాలన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పునఃనిర్మాణంలో సాంస్కృతిక విప్లవం కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ నేలకు ఉన్న గంగాజమున తెహజీబ్ సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పౌర సమాజంపై ఉందన్నారు. మనిషిని మనిషి ప్రేమించే ఈ నేలలో విద్వేషాలకు తావు ఇవ్వొద్దన్నారు. మనుషుల మధ్య కులమతాల చిచ్చులు పెట్టే శక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. టీఈఈఏ అధ్యక్షుడు శివాజీ మాట్లాడుతూ.. పీఆర్సీ కమిటీ వేసి, ఉద్యోగాల్లో ధైర్యం నింపిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉమ్మడి ఏపీలోనూ లేనంతగా 14,160 మెగావాట్ల డిమాండ్‌ను రికార్డు చేయడంతో, తలసరి విద్యుత్ వినియోగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడంతో సీఎం కేసీఆర్, సీఎండీ ప్రభాకర్‌రావు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైంది ఏదైనా చేసేందుకు టీఈఈఏ సిద్ధంగా ఉందన్నారు. జేఎండీ శ్రీనివాసరావు, టీఈఈఏ ప్రధాన కార్యదర్శి రామేశ్వరయ్య శెట్టి, ముఖ్య సలహాదారు సురేందర్‌రెడ్డి, విద్యుత్ సంస్థల డైరెక్టర్లు, ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధనా ఉద్యమంలో పాల్గొన్న ఇద్దరు కళాకారులు గుండు శ్రీనివాస్, గాయకుడు శంకరం బాబ్జీలను సన్మానించి, రూ.50వేల చొప్పున చెక్కును బహూకరించారు.

సమీకృత మార్కెట్లను త్వరగా పూర్తి చేయాలి : మంత్రి గంగుల

కరీంనగర్ , జూన్ 7(నేటినిజం ప్రతినిధి): : సమీకృత మార్కెట్లను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కరీంనగర్, చొప్పదండి, జమ్మికుంట, హుజరాబాద్, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్లు, డీఈలు, ఏఈలతో సమీకృత మార్కెట్ల నిర్మాణం, ఫుట్ పాత్ ల ఆక్రమణలు, హరితహారం, ఐలాండ్, రానున్న వర్షాకాలంలో చేపట్టాల్సిన చర్యలపై మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్, జమ్మికుంట హుజరాబాద్, చొప్పదండి,కొత్తపల్లి పట్టణాలలో చేపట్టిన సమీకృత మార్కెట్ నిర్మాణాలు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వర్ష కాలంలో మురికినీరు, కాలువల నీరు బీటీ రోడ్లపై ప్రవహించడం వల్ల రోడ్లు పాడై పోతున్నాయన్నారు.

మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలన్నారు.

కరీంనగర్, సిరిసిల్ల రోడ్డును రూ.80 కోట్ల తో పూర్తి చేస్తున్నామని, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. కరీంనగర్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించేలా ఎన్టీఆర్ విగ్రహం నుంచి కమాన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు మెయిన్ ఎంట్రన్స్ అద్భుతంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలన్నారు.

గుత్తేదారులు సమీకృత మార్కెట్ల ను వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. ఐలాండ్ ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

వైకుంఠధామం లను జిల్లాలో వంద శాతం పూర్తి చేయాలని మంత్రి అన్నారు. సమావేశంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ , నగర మేయర్ వై సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, అదనపు కలెక్టర్ అగర్వాల్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి : శరత్

హైదరాబాద్, జూన్ 7:: పల్లెప్రగతి కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శరత్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పల్లెప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు.

గ్రామంలోని ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, మరుగుదొడ్ల వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం పరుచుకోవాలని సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనం జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నదని, పల్లెప్రకృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దిన అధికారులను ఆయన అభినందించారు.

అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించి, క్రీడాకారులతో కలిసి ఆయన కాసేపు వాలీబాల్ ఆడారు. క్రీడాకారులను ప్రొత్సాహించడానికి గ్రామాల్లో చేపట్టిన క్రీడా ప్రాంగణాల ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీపీ అనిత, జడ్పీటీసీ అనురాధ, జడ్పీ సీఈవో దిలీప్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ ప్రభాకర్, డీపీవో శ్రీనివాస్‌రెడ్డి, అడిషనల్ పీడీ శ్రీలత, సర్పంచ్‌లు రజిత, సోనీ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మెదడు కణితి సమస్యను అలక్ష్యం చేస్తే ప్రాణాంతకం

(08 జూన్ 'ప్రపంచ మెదడు కణితి దినం' సందర్భంగా)

జర్మన్ మెదడు కణితి సంఘం' ప్రేరణతో 08 జూన్ 2000న ప్రారంభమైన 'ప్రపంచ మెదడు కణితి దినం (వరల్డ్ బ్రేయిన్ ట్యూమర్ డే)' 08 జూన్ 2022న ద్విదశాబ్ది మెదడు కణితి దినం దాటుతూ నిర్వహించబడుతున్నది. మెదడు కణితి రోగులకు అవగాహన కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు సంఘీభావాన్ని ప్రకటించాల్సిన చక్కని సందర్భమిది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు 500లకు పైగా ప్రజలకు మెదడు కణితి సంబంధ కొత్త కేసులు బయట పడుతున్నాయి. పిల్లల్లో, ముఖ్యంగా బాలికల్లో మెదడు కణితి, కేంద్ర నాడీమండల కణితి సమస్యలు అధికంగా (పిల్లల కాన్సర్‌లో 26 శాతం) కనిపిస్తున్నాయి. మెదడు కణితి ముదిరి ప్రాణాంతక బ్రేయిన్ కాన్సర్‌గా కూడా మారవచ్చు.

భారత్‌లో మెదడు కణితి సమస్య:

భారత్‌లో కూడా మెదడు కణితి కేసులు (లక్షలో 10 మందికి) అధికంగా బయట పడుతున్నాయి. భారత జాతీయ కాన్సర్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మెదడు కణితి సమస్య నిర్మూలన, నిర్ధారణ పరీక్షల నిర్వహణ, తొలి దశలో గుర్తించడం, నిర్ధారణానంతర వైద్యం లాంటి అంశాల్లో దృష్టి కేంద్రీకరించడం జరుగుతున్నది. శరీరంలో ఏదైన ప్రదేశంలో ప్రయోజనం లేని కణజాలం అపరిమితంగా, నియంత్రించలేకుండా పెరగడాన్ని కాన్సర్ లేదా కణితి అంటాం. మెదడులో కణజాలం అసాధారణంగా, అపరిమితంగా పెరగడాన్ని 'బ్రేయిన్ ట్యూమర్'గా పిలుస్తారు. మెదడు కణితుల్లో 'మాలిగ్నెంట్' మరియు 'బెనైన్' అనబడే రెండు రకాలు ఉంటాయి.

రోగ కారణాలు/చికిత్సలు:

మెదడు కణితి సమస్య ఏ వయస్సు వారికైనా రావచ్చు. కణితి పరిమాణం, రకం, సోకిన భాగాన్ని బట్టి వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయి. బాలల్లో మెడుల్లోబ్లాస్టోమా, గ్లియోమా, ఆస్ట్రోసైటోమ, బ్రేయిన్ స్టెమ్ గ్లయోమా అనబడే మెదడు కణితి రకాలు కనిపిస్తాయి. అధిక ఎక్స్ రే కిరణాలు, ప్రమాదకర రసాయనాలు, కుటుంబ చరిత్రలు కూడా మెదడు కణితి సమస్యకు కారణం కావచ్చు. దీర్ఘకాలం సెల్ ఫోన్ రేడియేషన్‌కు లోలైన వారికి కూడా మెదడు కణితి సమస్య రావచ్చు. మెదడు కణితి నిర్ధారణకు సిటి స్కాన్, యంఆర్ఐ పరీక్షలు చేస్తారు. మెదడు కణితి చికిత్సలో సర్జరీ, రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ, స్టీరాయిడ్స్, ఆంటీ-సీజుర్ మెడికేషన్, వెంట్రిక్యులార్ పెరిటోనియల్ షంట్, వీటిలో కొన్నింటిని కలిపి కూడా ఏకకాలంలో వాడవచ్చు. తొలి దశలో గుర్తించినపుడు సరైన వైద్యంతో నయం అవుతుందని గమనించాలి.

రోగ లక్షణాలు:

మెదడు కణితి రోగ లక్షణాల్లో తల నొప్పి, దృష్టి సమస్య, వికారం, వాంతులు, మానసిక మార్పులు, నడక-మాట-స్పర్శ లోపం, తల తిప్పడం, మూర్ఛ పోవడం లాంటివి కనిపిస్తాయి. మెదడు కణితి సమస్యతో బాధపడే రోగులకు మానసిక ప్రశాంత కలిగించేలా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలి. చరవాణి వాడకాన్ని తగ్గించడం, రేడియోషన్‌కు మరియు సెల్ టవర్లకు దూరంగా ఉండడం మంచిది.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ప్రభుత్వ వైద్యుల ప్రైవేట్ ప్రాక్టీస్‌పై నిషేధం.. తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

అమరావతి, జూన్ 7:ప్రభుత్వ హాస్పిటళ్లలో పనిచేస్తూ ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్న డాక్టర్లపై తెలంగాణ ప్రభుత్వం కన్నెర్ర చేసింది. దీనిలో భాగంగా ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఇవ్వాల (మంగళవారం) ఉత్తర్వులు జారీ చేసింది. జీవో నెంబర్? 56 ద్వారా ఈ గైడ్?లైన్స్? జారీ అయ్యాయి. అయితే.. కొత్తగా ఉద్యోగాల్లో చేరే డాక్టర్లు మాత్రమే ఈ నిబంధన పెట్టినట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న డాక్టర్ల ప్రైవేట్ ప్రాక్టీస్‌కు మాత్రం ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్.. జీవో జారీచేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి, జూన్ 7:రాష్ట్రంలోని ఉద్యోగుల సాధారణ బదిలీలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బ్యాన్ ఎత్తేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.. జూన్ 8 నుంచి జూన్ 17 వరకు బదిలీలకు అనుమతిచ్చింది. పది రోజుల్లో ప్రక్రియ పూర్తిచేయాలని సూచించింది.

ఇప్పటికే ఏపీలోని 13 జిల్లాలు ఉండగా? ఉగాది నుంచి అదనంగా మరో 13 జిల్లాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఏపీలో పాత, కొత్త జిల్లాలు కలిపి మొత్తం 26 జిల్లాలు ఏర్పాడ్డాయి. సాధారణ బదిలీల్లో కొంతమందిని కొత్త జిల్లాలకు సర్దుబాటు చేయనున్నారు.

ఔట్లేట్ పైప్ లో పడిన మున్సిపల్ కార్మికుడు ..సహాయక చర్యలు చేపట్టాలన్న మంత్రి పువ్వాడ

ఖమ్మం, జూన్ 7: ఖమ్మం మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికుడు చిర్రా సందీప్ వాటర్ ట్యాంక్ శుభ్రం చేస్తున్న క్రమంలో చూసుకోకుండా ఔట్లేట్ పైప్ లో పడిపోయాడు. ఖమ్మం నయబజార్ నందు గల మెయిన్ వాటర్ ట్యాంక్ శుభ్రం చేస్తూ? ప్రమాదవశాత్తు ఔట్ లెట్ పైప్ లో పడి ఇరుక్కుపోయాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహాయక చర్యలకై సంభందిత అధికారులను అదేశించారు. మంత్రి వ్యక్తిగత పీఏ సీహెచ్.రవికిరణ్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ లను ఘటనా స్థలానికి వెళ్ళి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్, ఫైర్, డీఆర్ఎఫ్ టీమ్ లను అప్రమత్తం చేసి సహాయక చర్యలు ప్రారంభించారు. సహాయక సిబ్బంది సందీప్ ను బయటకు తీసేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు.

ఆహ్వానం

45 సంవత్సరాలు

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

శ్రీ త్యాగరాయగానసభ- ద్వానా సాహితీ కుటీరం

సాహిత్య సవ్యసాచి, విమర్శనకళాప్రవీణ

డా॥ ద్వానా శాస్త్రి 75వ జయంతి సందర్భంగా

ప్రముఖ రచయిత్రి

డా॥ సిహెచ్. భవానీదేవి గారికి

ద్వాదశి లక్ష్మి ప్రసన్న స్మారక పురస్కారం

నేటి నిజం సంపాదకులు

శ్రీ బైస దేవదాసు గారికి

ద్వానా శాస్త్రి స్మారక పురస్కారం బహూకరణ

బుధవారం 15, జూన్ 2022 సా॥ 6 గంటలకు

కళా సుబ్బారావు కళావేదిక, శ్రీ త్యాగరాయగానసభ,

చిక్కడపల్లి, హైదరాబాద్

ముఖ్యఅతిథి :

డా॥ కె.వి. రమణ, ఐఏఎస్ (రి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

సభాధ్యక్షులు :

డా॥ వోలేటి పార్వతీశం

సి.ఇ.ఓ., జయజయశంకర టి.వి. ఛానల్

విశిష్ట అతిథి :

శ్రీ కళా జనార్దనమూర్తి

అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ

ఆత్మీయ అతిథి :

శ్రీ ద్వాదశి శశికాంత్ (ద్వానా శాస్త్రి కుమారుడు)

డా॥ ఆర్. ప్రభాకరరావు, I.P.S. (Retd.) అధ్యక్షులు, కిన్నెర

మద్దాళి రఘురామ్ కార్యదర్శి, కిన్నెర

కళాధారద కార్యదర్శి, శ్రీ త్యాగరాయగానసభ

భారతదేశం సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల లక్ష్యం రెండింతలు వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల ఎగుమతుల పై దృష్టి నిలపాలని చెప్పిన శ్రీ పీయూష్ గోయల్.

న్యూఢిల్లీ, జూన్ 7:భారతదేశం సముద్ర ఉత్పత్తుల ఎగుమతులను రెండింతలు చేసి ప్రస్తుతం ఉన్న రూ. 50,000 కోట్ల ఎగుమతులను, వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు చేయాలని ఈరోజు కొచ్చిలో కేంద్ర వాణిజ్య పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం,ప్రజాపంపిణీ జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ తెలిపారు.

"సుస్థిర మత్స్య విధానం, నాణ్యత వైవిధ్యాన్ని నిర్ధారించడం, తీరప్రాంత ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడం వంటి చర్యలతో మొత్తం మత్స్య వాణిజ్య వ్యవస్థకు మద్దతు ఇవ్వడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు" అని కొచ్చిలోని సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీ (ఓఖఇఆం) వద్ద మీడియా ప్రతినిధులను ఉద్దేశించి శ్రీ గోయల్ అన్నారు. . 1లక్ష కోట్ల రూపాయల ఎగుమతి టర్నోవర్‌ను సాధించేందుకు రోడ్ మ్యాప్‌ను ఎంపీఈడీఏ చైర్మన్, శ్రీ కె.ఎన్. రాఘవన్ సమర్పించారు.

అరబ్ దేశాల కూటమితో, ఆస్ట్రేలియాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు పూర్తయ్యాయని, బ్రిటన్, కెనడాతో అటువంటి ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయని శ్రీ గోయల్ చెప్పారు.

ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ఈ నెల 17న బ్రస్సెల్స్ లో చర్చలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. దేశంలోని ఎగుమతిదారులకు మార్కెట్ సదుపాయాన్ని, కొత్త అవకాశాలను కల్పించడంతోపాటు మత్స్యకారులకు మంచి భవిష్యత్తును అందించడమే ఈ ప్రయత్నం అని ఆయన అన్నారు. కొచ్చి నుంచి ఎంపీఈడీఏ కార్యాలయాన్ని మార్చే అవకాశం లేదని మంత్రి తేల్చి చెప్పారు.

అంతకుముందు, ఓఖఇఆంలో మనదేశపు సముద్ర ఉత్పతుల ఎగుమతిదారుల అసోసియేషన్ (ూఇంఎ)తో మంత్రి పరస్పర చర్చలు జరిపారు. ఈ రంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, సవాళ్లు పరిష్కారాలపై విస్తృతంగా చర్చించారు. కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కర్ణాటక రాష్ట్రాల మత్స్యకారులతోనూ ఆయన సమావేశమయ్యారు. భారతదేశం సమీప భవిష్యత్తులో మత్స్య ఉత్పత్తుల కేంద్రంగా రూపాంతరం చెందేందుకు, ముడి పదార్థాల దిగుమతిపై ఉన్న అడ్డంకులను తగ్గించేందుకు మంత్రిత్వ శాఖ నుండి సహకారాన్ని అందించడానికి మంత్రి హామీ ఇచ్చారు. శ్రీ గోయల్ ఎగుమతిదారులను ఫిషింగ్‌లో స్థిరమైన చర్యలను అనుసరించడానికి, ఎగుమతుల లక్ష్యాలను అందుకోవడానికి మత్స్యకారులకు అవగాహన కల్పించాలని, ప్రోత్సహించాలని, మంచి రాబడిని పొందేందుకు మత్స్య ఉత్పత్తుల నాణ్యత కాపాడాలని కోరారు. విదేశాల్లో భారతీయ మిషన్లు ఎగుమతిదారులకు తమ వాణిజ్యాన్ని విస్తరించడంలో సహాయపడటానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఎంపీఈడీఏలో రబ్బరు రంగానికి సంబంధించిన వాటాదారులతో మంత్రి చర్చించారు. ఈ రంగం మరింత అభివృద్ధి చెందడానికి ప్రభుత్వ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. రబ్బర్‌లో భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి సహకరించాలని భాగస్వాములను కోరారు. దేశంలో రబ్బరు ఉత్పత్తి వినియోగం మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఉత్పత్తి ఉత్పాదకత పెంచాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. శ్రీ కె.ఎన్. రాఘవన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రబ్బర్ బోర్డ్ భారతదేశాన్ని రబ్బరు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిగా మార్చడానికి రోడ్ మ్యాప్‌ను సమర్పించారు.

శ్రీ గోయల్ కొచ్చిలోని స్పైసెస్ బోర్డు కార్యాలయాన్ని సందర్శించారు. వివిధ భాగస్వాములతో సంభాషించారు. సుగంధ ద్రవ్యాలు వాటి ఎగుమతులకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. స్థిరమైన వృద్ధి కోసం నాణ్యత విలువపై ఆధారపడాలని కేంద్ర మంత్రి వారిని కోరారు. కార్యక్రమంలో స్పైసెస్ బోర్డు చైర్మన్ శ్రీ ఎ.జి.తంకప్పన్, స్పైసెస్ బోర్డు కార్యదర్శి డి.సత్యన్ పాల్గొన్నారు.

రుణ అనుసంధాన ప్రభుత్వ పథకాల కోసం రూపొందించిన 'జన్ సమర్థ్' జాతీయ పోర్టల్‌ను ప్రారంభించిన ప్రధాని

న్యూఢిల్లీ, జూన్ 7:ఆర్థిక మంత్రిత్వ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖల ఐకానిక్ వారోత్సవాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ప్రారంభించారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' (ఆకాం) వేడుకల్లో భాగంగా ఆర్థిక మంత్రిత్వ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలు 2022 జూన్ 6 నుంచి 12 వరకు ఐకానిక్ వారోత్సవాలను నిర్వహిస్తున్నాయి. ఐకానిక్ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి. నిర్మలా సీతారామన్, కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ రావు ఇంద్రజిత్ సిగ్, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ పంకజ్ చౌదరి, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కిసన్‌రావ్ కరద్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా రుణ అనుసంధాన ప్రభుత్వ పథకాల కోసం రూపొందించిన 'జన్ సమర్థ్'' జాతీయ పోర్టల్‌ను ప్రధానమంత్రి ప్రారంభించారు.

గత ఎనిమిది సంవత్సరాల కాలంలో రెండు మంత్రిత్వ శాఖలు అమలు చేసిన వివిధ కార్యక్రమాలపై ఏర్పాటైన ఎగ్జిబిషన్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు.

1, 2, 5, 10 మరియు 20 రూపాయల నాణేల ప్రత్యేక సిరీస్‌ను ప్రధాని విడుదల చేశారు. ఈ ప్రత్యేక నాణేలు ఆకాం లోగో, ఇతివృత్తంతో వీటిని రూపొందించారు. దృష్టి లోపం ఉన్నవారు కూడా సులభంగా గుర్తించే విధంగా వీటిని రూపొందించారు.

ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి స్వాతంత్ర్యం కోసం జరిగిన సుదీర్ఘ సంగ్రామంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఉద్యమానికి భిన్నమైన కోణాన్ని జోడించి స్ఫూర్తిని రగిలించారని అన్నారు.కొందరు సత్యాగ్రహ మార్గాన్ని,మరికొందరు ఆయుధాలు ధరించి ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. కొందరు విశ్వాసం మరియు ఆధ్యాత్మికత మార్గాల ద్వారా ఉద్యమంలో పాల్గొన్న సమయంలో మరికొందరు స్వాతంత్ర్య జ్వాల ప్రకాశవంతంగా ఉండడానికి మేధో సంపత్తి అందించారని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు స్వాతంత్ర సమర యుద్ధంలో పాల్గొన్న వారందరిని స్మరించి గౌరవించాలని ఆయన పేర్కొన్నారు.

75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్న నేపథ్యంలో దేశాభివృద్ధికి తమ స్థాయిలో సహకారం అందించేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని ప్రధానమంత్రి పిలుపు ఇచ్చారు. దేశం కోసం స్వాతంత్ర సమరయోధులు కన్న కలలు సాకారం చేసేందుకు కొత్త శక్తితో కృషి చేసి, దేశాభివృద్ధికి సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయాలని ఆయన అన్నారు.

గత ఎనిమిదేళ్లలో భారతదేశం వివిధ కోణాల్లో పని చేసిందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రజా భాగస్వామ్యం పెరగడంతో దేశాభివృద్ధి వేగంగా జరిగి దేశంలో అత్యంత పేద ప్రజలకు సాధికారత కల్పించిందని శ్రీ నరేంద్ర మోదీ పేర్కొన్నారు. పేదలు గౌరవంగా జీవించే అవకాశాన్ని స్వచ్ఛ భారత్ అభియాన్ కల్పించిందని ప్రధాని వ్యాఖ్యానించారు. పక్కా గృహాలు, విద్యుత్, గ్యాస్, నీరు, ఉచిత చికిత్స వంటి సౌకర్యాలు పేదల గౌరవాన్ని పెంపొందించి జీవన సౌకర్యాలను మెరుగుపరిచాయని ప్రధానమంత్రి అన్నారు.కరోనా కాలంలో అమలు చేసిన ఉచిత రేషన్ పథకం 80 కోట్ల మందికి పైగా దేశ ప్రజలను ఆకలి బాధల నుంచి దూరం చేసిందని అన్నారు. " తమకు ఏమీ అందలేదన్న భావన నుంచి బయటపడిన ప్రజలు తమకు అన్నీ అందుతాయన్న మనస్తత్వం అలవరచుకుని నూతన విశ్వాసాన్ని పొందారు " అని ప్రధానమంత్రి అన్నారు.

గతంలో ప్రభుత్వాలు అమలు చేసిన కేంద్రీకృత పాలన వల్ల దేశం తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కానీ నేడు ప్రజలకు అవసరమైన విధానాలకు ప్రాధాన్యత భారతదేశం 21 వ శతాబ్దపు ప్రజా కేంద్రీకృత పాలనా విధానం తో ముందుకు సాగుతోందని అన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు పొందేందుకు ప్రజలు ప్రభుత్వం వద్దకు వెళ్ళవలసి వచ్చేదని అన్నారు. అయితే, ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిందని ప్రధానమంత్రి అన్నారు. ప్రస్తుతం ప్రజల వద్ద ప్రభుత్వం వెళ్తున్నదని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం వివిధ మంత్రిత్వ శాఖలు మరియు వెబ్‌సైట్‌లను సందర్శించి పదేపదే తిరగాల్సిన అవసరం లేదని వివరించారు. రుణ ఆధారిత ప్రభుత్వ పథకాల కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన జన్ సమర్థ్ నేషనల్ పోర్టల్ ప్రారంభించడాన్ని ఈ దిశలో ఒక పెద్ద అడుగుగా ప్రధానమంత్రి వర్ణించారు. ఈ పోర్టల్ విద్యార్థులు, రైతులు, వ్యాపారవేత్తలు, ఎంఎస్ఎంఈ పారిశ్రామికవేత్తలకు ఎంతగానో సహాయపడి, వారి కలలను సాకారం చేసుకోవడంలో తోడ్పడుతుందని ఆయన తెలిపారు.

స్పష్టమైన లక్ష్యాలు కలిగిన సంస్కరణను అయినా చిత్తశుద్ధితో అమలు చేస్తే ఆశించిన ఫలితాలు వస్తాయని ప్రధాని అన్నారు. గత ఎనిమిదేళ్లలో దేశం చేపట్టిన సంస్కరణల్లో దేశ యువత ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకుని అమలు చేశామని ప్రధానమంత్రి అన్నారు. ఇది వారి సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి సహాయపడుతుందని అన్నారు. " యువత తమకు నచ్చిన, కావలసిన కంపెనీని సులభంగా నెలకొల్పి, దానిని సులభంగా ప్రారంభించి సులభంగా నిర్వహించుకోవచ్చు. భారతీయ కంపెనీలు ముందుకు సాగడమే కాకుండా కొత్త శిఖరాలను సాధించేలా చూసేందుకు 30 వేలకు పైగా సమ్మతిని తగ్గించడం, 1500 కంటే ఎక్కువ చట్టాలను రద్దు చేయడం మరియు కంపెనీల చట్టంలోని అనేక నిబంధనలు నేర రహిత వాటిగా పరిగణించడం లాంటి చర్యలను అమలు చేసాం " అని ఆయన వివరించారు.

సరళీకరణ పై దృష్టి సారించి ప్రభుత్వం సంస్కరణలను అమలు చేసిందని ప్రధాన మంత్రి అన్నారు. కేంద్రం మరియు రాష్ట్రంలో అనేక పన్నుల వలయాల స్థానంలో ఇప్పుడు జీఎస్టీ అమలు జరుగుతున్నదని వివరించారు. ఈ సరళీకరణ ఫలితం ఇప్పుడు దేశంలో స్పష్టంగా కనిపిస్తున్నదని శ్రీ మోదీ అన్నారు. ఇప్పుడు జీఎస్టీ వసూళ్లు ప్రతినెలా లక్ష కోట్ల రూపాయలు దాటడం సాధారణమైపోయిందని అన్నారు. ప్రభుత్వ కొనుగోళ్లకు కొత్త సౌలభ్యాన్ని తీసుకువచ్చిన జిఇఎమ్ పోర్టల్ ప్రభుత్వానికి విక్రయించడం చాలా సులభతరం చేసిందని ఆయన అన్నారు. పోర్టల్ ద్వారా జరిగిన కొనుగోళ్ల మొత్తం 1 లక్ష కోట్లు దాటిందని ప్రధాని తెలియజేశారు. వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు రూపొందిన పోర్టల్‌ను ప్రధానమంత్రి ప్రస్తావించారు. పెట్టుబడి అవకాశాలకు సంబంధించిన సమాచారం కోసం రూపొందించిన ఇన్వెస్ట్ ఇండియా పోర్టల్, వ్యాపార లాంఛనాల కోసం రూపొందించిన సింగిల్ విండో క్లియరెన్స్ పోర్టల్ వివరాలను వివరించిన ప్రధానమంత్రి 'ఈ సిరీస్‌లో జన్ సమర్థ్ పోర్టల్ దేశ యువత అంకుర సంస్థలకు సహకరిస్తుంది' అని ప్రధానమంత్రి అన్నారు.

''సంస్కరణల బలం, సులభతర, సరళీకృత విధానాలతో ముందుకు సాగినప్పుడు కొత్త లక్ష్యాలను సాధించవచ్చు. భారతదేశం కలిసి పనిచేస్తే ప్రపంచానికి భారతదేశం మార్గం చూపించగలదు అన్న అంశాన్ని మనం గత 8 సంవత్సరాల కాలంలో నిరూపించాము. ప్రపంచం ఇప్పుడు భారతదేశాన్ని పెద్ద మార్కెట్ గా మాత్రమే కాకుండా సామర్థ్యం కలిగి సమూల మార్పులకు అవసరమైన వినూత్న నిర్మాణాత్మక పరిస్థితులు కలిగిన దేశంగా ప్రపంచ దేశాలు చూస్తున్నాయి" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం భారతదేశం కలిగి ఉందని అనేక ప్రపంచ దేశాలు భావిస్తున్నాయని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. గత ఎనిమిదేళ్ల కాలంలో ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలు సామాన్య ప్రజల ఆలోచన దృక్పథంలో తెచ్చిన మార్పు వల్ల ఇది సాధ్యమైందని అన్నారు. యుపిఐ అంశాన్ని ప్రస్తావించిన " అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం ప్రభుత్వం ప్రోత్సహించింది. సుపరిపాలన కోసం అమలు చేసిన సాంకేతిక అంశాలను ప్రజలు గౌరవించి ఆమోదించి పాటించారు" అని అన్నారు.

ఐకానిక్ వారోత్సవాలను ప్రారంభించిన ప్రధానమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ వాత్రర్ రోజులపాటు వారోత్సవాలు సాగుతాయని తెలిపారు.

ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలు దేశానికి అందించిన సేవలను ఈ వారోత్సవాల్లో గుర్తు చేయడం జరుగుతుందని అన్నారు. వివిధ కార్యక్రమాల ద్వారా 1947 నుంచి నేటి వరకు భారతదేశం ఆర్థిక రంగంలో సాధించిన ప్రగతి గుర్తు చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

" ప్రజలతో మమేకం కావడం ద్వారా ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలు గత 75 సంవత్సరాల కాలంలో ముఖ్యంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సాధించిన ప్రగతిపై ప్రజలను చైతన్యవంతులను చేయడం జరుగుతుంది. అందరికీ ఆర్థిక సేవలు అందించేందుకు అమలు చేస్తున్న చర్యలపై ఒక వీడియోను (రూపాయ కా రోచక్ సఫర్) పెట్టుతో నిర్మించడం జరిగింది. ప్రభుత్వం అమలు చేసిన విధానం వల్ల సామాన్య ప్రజలకు రుణ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి." అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

" సామాన్య ప్రజలకు ప్రయోజనం కలిగించే అనేక కార్యక్రమాలు గత ఎనిమిది సంవత్సరాలుగా అమలు జరుగుతున్నాయి. వీటిని ప్రధానమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సామాన్య మానవునికి సేవ చేయాలన్న ప్రధానమంత్రి అభిమతానికి అనుగుణంగా జన్ సమర్థ్ రూపుదిద్దుకుంది" అని శ్రీమతి సీతారామన్ వివరించారు.

ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని అమలు చేసిన కార్యక్రమాలు ఫలితాలు అందించాయని ఆర్థిక మంత్రి తెలిపారు.

ఆహార భద్రత, అసాధారణ పరిస్థితిని ఎదుర్కోవడానికి అవసరమైన నిధులు సామాన్య మానవునికి అందేలా చేశామని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఈ పరిస్థితిని ఎదుర్కొన్న అంశాన్ని మంత్రి గుర్తు చేశారు.

గత 8 సంవత్సరాల కాలంలో ఆర్థిక విధానాలు రూపొందించడంలో మంత్రిత్వ శాఖను ప్రోత్సహించి, మార్గనిర్దేశం చేసినందుకు ప్రధానమంత్రికి ఆర్థిక కార్యదర్శి డాక్టర్ టివి సోమనాథన్ ధన్యవాదాలు తెలిపారు. ఐకానిక్ వారోత్సవాల్లో ఆర్థిక మంత్రిత్వ శాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బలాలు మరియు విజయాలను వివరించడానికి, ప్రజల నుంచి సూచనలు సలహాలు తీసుకునే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. 2047 నాటి భారతదేశానికి కొత్త ఆలోచనల ద్వారా సుపరిపాలన అందించాలన్న కలను సాకారం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.

జన్ సమర్థ్ పోర్టల్

13 ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తు సమర్పణ, 125కి పైగా ఎంఎల్ఐ లను (అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల తో సహా) ఎంచుకోవడానికి సింగిల్ విండో సౌకర్యాన్ని "జన్ సమర్థ్" అందిస్తుంది. అఃఆు, ఊూ, జఆజంఓ, ఔమాఒ, జఎఆంఎ, అఎఃఎఒ మొదలైన వాటిని త్వరితగతిన పరిశీలించడం ద్వారా తక్కువ సమయంలో రుణాలు మంజూరు అయ్యేలా "జన్ సమర్థ్" సహకరిస్తుంది. వ్యవసాయం, జీవనోపాధి మరియు విద్య లాంటి 13 ప్రభుత్వ పథకాల రుణ సహాయం పొందే అంశాన్ని "జన్ సమర్థ్" సులభతరం చేస్తుంది. ఇప్పటికే 13 రంగాలు జన్ సమర్థ్ పోర్టల్‌లో ఉన్నాయి. త్వరలో మరిన్ని రంగాలను చేర్చడం జరుగుతుంది. "జన్ సమర్థ్" పోర్టల్ అర్హతను పరిశీలించి, సూత్రప్రాయంగా అనుమతి మంజూరు చేసి ఎంచుకున్న బ్యాంకుకు దరఖాస్తును పంపుతుంది. ప్రతి దశలో లబ్ధిదారులను అప్‌డేట్ చేస్తుంది.

మహిళ ఎస్సైతో దురుసు ప్రవర్తన.. ఇద్దరిపై -కేసు నమోదు

వరంగల్ , జూన్ 7: వరంగల్ జిల్లా నెక్కొండ మండల ఎస్సై సీమ ఫర్హీన్ తో ఇద్దరు వ్యక్తులు దురుసుగా ప్రవర్తించారు. దీంతో వారిపై కేసు నమోదే చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. నిన్న మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ తల్లి సెంటర్లో స్పైసీ బిర్యానీ సెంటర్ ముందు రాకపోకలను అంతరాయం కలిగించేలా వాహనాలు రోడ్డుపై నిలపారు. ఈ వాహనాలకు ఎస్సై జరిమాన విధిస్తున్న క్రమంలో హోటల్ యజమాని బానోత్ పవన్ కళ్యాణ్, బానోత్ ప్రేమ్ ఎస్సై విధులకు ఆటంకం కలిగించారు.

మొబైల్ లో జరిమానాలు విధిస్తున్న సమయంలో పరుష పదజాలంతో దూషించారు. అంతేకాకుండా ఎస్సై చేయి పట్టుకుని ఆమె చేతిలో ఉన్న మొబైల్

లక్ష ఎంటర్ ప్రైజెస్‌ను స్థాపించడమే లక్ష్యం - శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, జూన్ 7:పరిశ్రమల స్థాపనకు కేరళ రాష్ట్రంలోని సహజసిద్ధమైన అవకాశాలను ఉపయోగించుకోవాలని కేంద్ర మంత్రి పెట్టుబడిదారులను కోరారు. వ్యాపార కార్యకలాపాలకు అడ్డంకులు లేకుండా చేయడంతోపాటు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఈ విజన్‌పై ప్రధాని చాలా స్పష్టంగా ఉన్నారని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం సుపరిపాలన సందేశాన్ని ప్రచారం చేస్తోందని శ్రీ పీయూష్ గోయల్ తెలిపారు.

కేరళ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి.రాజీవ్ ప్రసంగిస్తూ సంవత్సరంలో లక్ష ఎంటర్‌ప్రైజెస్‌ను స్థాపించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. బెంగళూరు-కొచ్చి పారిశ్రామిక కారిడార్‌ను తిరువనంతపురం వరకు పొడిగించాలని ఆయన కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. డిపిఐఐటి జాయింట్ సెక్రటరీ రాజేంద్ర రత్నూ, కిన్‌ఫ్రా ఎండి సంతోష్ కోశి థామస్, కేరళ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ సుమన్ బిల్లా, ఎన్‌ఐసిడిసి వైస్ ప్రెసిడెంట్ అభిషేక్ చౌదరి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడారు.

శ్రీనగర్ క్యాట్ బెంచ్‌కు హాజరయ్యే బార్ అసోసియేషన్ సభ్యుల కోసం బార్ రూమ్, లైబ్రరీ రూమ్

న్యూఢిల్లీ, జూన్ 7:సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (క్యాట్) చైర్మన్ శ్రీమతి మంజుల దాస్ శ్రీనగర్ క్యాట్ బెంచ్‌కు హాజరయ్యే బార్ అసోసియేషన్ సభ్యుల కోసం బార్ రూమ్, లైబ్రరీ రూమ్ మహిళా అడ్వొకేట్ల కోసం ప్రత్యేక బార్ రూమ్‌ను ప్రారంభించారు. శ్రీమతి దాస్ కేంద్ర ప్రభుత్వం, యుటీ లకు ప్రాతినిధ్యం వహించే స్టాండింగ్ కౌన్సెల్ కోసం గదిని, బెంచ్ వద్ద లిటిగేషన్ సెల్‌ను కూడా ప్రారంభించారు. జ్యుడీషియల్ సభ్యుడు శ్రీ డి.ఎస్.మహ్రో, క్యాట్ అధికారులు ప్రారంభోత్సవ వేడుకకు హాజరయ్యారు.

నవంబర్ 2021లో శ్రీనగర్‌లో బెంచ్‌ని ఏర్పాటు చేసిన తర్వాత, బార్‌కు, వివిధ కేసులకు సంబంధించి వచ్చే ప్రజలకు సౌకర్యాల కల్పన కోసం నిరంతరం అవసరం ఏర్పడింది. ట్రిబ్యునల్ ప్రయత్నాలతో, యూటీ అడ్మినిస్ట్రేషన్ అధికారులు చివరికి అటువంటి సౌకర్యాల కల్పన కోసం ఐదు అదనపు గదులను కేటాయించారు.

పూర్వపు జమ్మూ - కాశ్మీర్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించాక, జమ్మూ, కాశ్మీర్, లడఖ్ యూటీలు అక్టోబర్ 31, 2019 నుండి అమలులోకి వచ్చాయి. కొత్తగా ఏర్పాటైన యూటీలలోని న్యాయవాద ఉద్యోగుల అవసరాలను తీర్చడానికి, 19వ బెంచ్ శ్రీనగర్‌లోని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ను నవంబర్ 23, 2021న కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్‌ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, జమ్మూకాశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పంకజ్ మిథాల్, ఛైర్మన్, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ శ్రీమతి మంజుల దాస్ సమక్షంలో ప్రారంభించారు.

నరకం చూపిస్తున్న ట్రాఫిక్ జామ్..

హైదరాబాద్, జూన్ 7: ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు నిత్యం పెద్దపీట వేస్తున్నామని పోలీసులు, ప్రభుత్వ అధికారులు నిత్యం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం ట్రాఫిక్‌లో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కిలోమీటర్ల ప్రయాణం గంటల్లో సాగుతుండటం నిత్యం నగరరోడ్లపై ప్రస్తుతం కనిపిస్తుంది. సాధారణ రోజుల్లోనూ ట్రాఫిక్ అధికంగా ఉంటుంది. ఇక వీకెండ్‌లో అయితే చెప్పనక్కర్లేదు. ఏదైనా పని మీద బయటకు వెళ్లాలంటే నగరవాసులు సాయంత్రం వేళల్లో ఆలోచించాల్సిన పరిస్థితి. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే సమయంలో, ట్రాఫిక్ పోలీసులు సరైన వ్యూహాన్ని అనుసరించకపోవడం వల్లే అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తుందని నగరవాసులు చెబుతున్నారు.

నగరంలో కరోనా తర్వాత అన్ని కార్యాలయాలు ఇప్పుడిప్పుడే తెరుచుకుంటున్నాయి. ప్రధానంగా కొంతమేర ఐటీ కార్యాలయాలు కూడా తెరుచుకుంటున్నాయి. అన్ని కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందితో పనిచేయడంతో, ఆఫీసులకు వెళ్లివచ్చేవారంతా స్వంత వాహనాల్లో వెళ్తున్నారు. పబ్లిక్ ట్రాన్స్ పోర్టును వినియోగించుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో కార్లు, ద్విచక్రవాహనాల్లో ప్రయాణిం చేవారు పెరిగిపోతున్నారు. నగరంలో ప్రతిరోజు సాయంత్రం 6నుంచి రాత్రి 10గంటల వరకు అనేక ప్రాంతాల్లో ఎటూచూసినా ట్రాఫిక్ నరకం చూపి స్తుంది. అత్యధికంగా కార్లతో పాటు, ప్రైవేటు వాహనాలు, ట్రావెల్స్ బస్సులతో అన్ని రోడ్లు ట్రాఫిక్‌తో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో ఆఫీసుల నుంచి ఇంటికెళ్లాలంటే గంటల సమయం పడుతుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. యూటర్న్‌ల వద్దా, కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. బైక్ మీద వెళ్లే వారి పరిస్థితి కూడా అదే ఉందని, గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కోవాల్సిందేనని నేరుగా చెబుతున్నారు. ఈ తంతూ నిత్యం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మాదాపూర్, శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, జేఎన్‌టీయూ, హైటెక్ సిటీ, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, ముసాపేట, అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ వరకు ఉంటుంది. సాయంత్ర వేళల్లో ట్రాఫిక్ పోలీసులు సరైన ప్రణాళికతో వ్యవహరించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ట్రాఫిక్ ఏ రూట్‌లో ఎక్కువగా వస్తుందనే విషయాన్ని గుర్తించకపోవడం వల్లే, ట్రాఫిక్ అంతా ఒకేసారి రోడ్లపైకి చేరి, ట్రాఫిక్ సమస్యకు కారణమవుతుందని విశ్లేషిస్తున్నారు.

కొత్త ఫీచర్లతో పునరుద్ధరించబడిన ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (పిఎం-జేఏవై) పబ్లిక్ డ్యాష్‌బోర్డ్

న్యూఢిల్లీ, జూన్ 7:నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్‌ఏ) తన ఫ్లాగ్‌షిప్ పథకం అయిన ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏపి పిఎం-జేఏవై) క్రింద పిఎం-జేఏవై పథకం అమలుకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు కొత్తగా పునరుద్ధరించబడిన మరియు డైనమిక్ పబ్లిక్ డ్యాష్‌బోర్డ్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.

పిఎం-జేఏవై పథకం పరిణామంలో మరొక దశ డ్యాష్‌బోర్డ్. ఇది రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతాల వాన్టేజ్ పాయింట్ నుండి పథకం యొక్క పురోగతి గురించి పారదర్శక వీక్షణను అందిస్తుంది. ఇది ఒక ఇంటరాక్టివ్ ఇంటర్‌ఫేస్‌ని కలిగి ఉంది. ఇది ఇన్ఫర్మేటివ్ చార్ట్‌ల ద్వారా పథకం గురించి కీలక పనితీరు సూచికలను ప్రదర్శిస్తుంది. రోజువారీ ప్రాతిపదికన పథకం పనితీరును అర్థం చేసుకోవడానికి ప్రజలకు మరియు పిఎం-జేఏవై వాటాదారులకు లోతైన అవగాహనను అందించడం దీని లక్ష్యం.

పబ్లిక్ డాష్‌బోర్డ్ వెనుక ఉన్న ఆలోచనను వివరిస్తూ ఎన్‌హెచ్‌ఏ సిఈఓ డాక్టర్ ఆర్.ఎస్.శర్మ " కొత్తగా పునరుద్ధరించబడిన పిఎం-జేఏవై పబ్లిక్ డ్యాష్‌బోర్డ్ రియల్ టైమ్ డేటా మరియు విశ్లేషణ ద్వారా పథకం యొక్క పురోగతి గురించి కీలక సమాచారం మరియు అప్‌డేట్స్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీర్ఘకాలంలో ఇది డేటా-ఆధారిత మరియు సాక్ష్యం ఆధారిత విధాన రూపకల్పనలో సహాయపడుతుంది మరియు ప్రభుత్వ రంగంలో ఎక్కువ పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కనీస ప్రభుత్వం మరియు గరిష్ట పాలనను నిర్ధారించే భారత ప్రభుత్వ మిషన్‌లో భాగంగా రూపొందించబడింది" అని తెలిపారు.

కొత్తగా అప్‌డేట్ చేసిన ఈ డ్యాష్‌బోర్డ్‌లో ఆయుష్మాన్ భారత్ కార్డ్‌ల సంఖ్య, ఎంప్యానెల్ చేయబడిన ఆసుపత్రులు మరియు జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో ఇతరులలో అధీకృత ఆసుపత్రి అడ్మిషన్‌ల గురించి సవివరమైన సమాచారాన్ని అందిస్తుంది. ఇది లింగం మరియు వయస్సు ప్రకారం పంపిణీ చేయబడిన డేటాను తెలుసుకోవడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. ఉదా. 'ఆయుష్మాన్ కార్డ్‌లు సృష్టించబడిన' ప్యానెల్‌లోని 'వయస్సు సమూహం' విభాగంలో, అత్యధిక సంఖ్యలో ఆయుష్మాన్ కార్డ్ హోల్డర్లు 30 నుండి 44 సంవత్సరాల మధ్య వయస్కులేనని మరియు 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు ఉన్నారని పై చార్ట్ వెల్లడిస్తుంది.

డ్యాష్‌బోర్డ్ సమయ వ్యవధుల మధ్య కీలకమైన ట్రెండ్‌లను కూడా చూపుతుంది. అంటే, గత 7 రోజులు, 30 రోజులు లేదా స్కీమ్ ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకూ ఇలా అన్ని రకాల ట్రెండ్‌లను చూపుతుంది. డ్యాష్‌బోర్డ్‌కు జోడించిన మరో అంశం ఈ పథకం కింద ఎంప్యానెల్ చేయబడిన ఆసుపత్రులలో లబ్ధిదారులు పొందే అగ్ర విధానాలు మరియు ప్రత్యేకతలకు సంబంధించినది. ఈ డేటా అందుబాటులో ఉన్న చికిత్సల సంఖ్య లేదా అటువంటి విధానాలపై అధికారం పొందిన మొత్తానికి మధ్య కూడా కీలకంగా ఉంటుంది.

వెబ్‌పేజీ ఎగువన అందించబడిన 'స్టేట్'ని ఎంచుకునే ఎంపికతో ఈ అన్ని వర్గాలకు జాతీయ మరియు రాష్ట్ర స్థాయి డేటాను డాష్‌బోర్డ్ ప్రదర్శిస్తుంది. ఇంకా, వినియోగదారులు భారతదేశంలోని వందలాది జిల్లాల్లో విస్తరించి ఉన్న ఏదైనా ఎంప్యానెల్ ఆసుపత్రిలో పథకం కింద చికిత్స పొందుతున్న రోగుల జాబితాను కూడా శోధించవచ్చు మరియు వీక్షించవచ్చు.

సరికొత్త డైనమిక్ పబ్లిక్ డ్యాష్‌బోర్డ్‌ను ఆయుష్మాన్ భారత్ పిఎం-జేఏవై అధికారిక వెబ్‌సైట్ (ప్త్మబిబిజూబ://జూఎతీజీఎ.ణ నీల.తిని)లో లేదా నేరుగా ఔఊం । సేతు డాష్‌బోర్డ్ (జూఎతీజీఎ.ణనీల.తిని) ద్వారా యాక్సెస్ చేయవచ్చు.

భారతదేశంలోని వాతావరణ చర్యలో పట్టణ నిపుణులకు సహాయపడటానికి లీడర్స్ ఇన్ క్లైమేట్ చేంజ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన శ్రీ హర్దీప్ సింగ్ పూరి

న్యూఢిల్లీ, జూన్ 7:జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ (ఎన్ఐయూఏ) మరియు వరల్డ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్ఐ) ఇండియా సంయుక్తంగా 'లీడర్స్ ఇన్ క్లైమేట్ చేంజ్ మేనేజ్‌మెంట్' (ఎల్‌సిసిఎం) అనే ప్రాక్టీస్ ఆధారిత కార్యక్రమాన్ని ప్రకటించింది. భారతదేశంలోని వివిధ రంగాలు మరియు భౌగోళిక ప్రాంతాలలో వాతావరణ చర్యకు నాయకత్వం వహించడానికి పట్టణ నిపుణులలో సామర్థ్యాన్ని పెంపొందించడం దీని లక్ష్యం. ఈ ముఖాముఖి అభ్యాస కార్యక్రమాన్ని సులభతరం చేయడానికి, మైసూరులోని అడ్మినిస్ట్రేటివ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఏటీఐ) కూడా ఎన్ఐయూఏ మరియు డబ్ల్యూఆర్ఐ ఇండియాతో త్రైపాక్షిక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ప్రోగ్రామ్ యొక్క మొదటి డెలివరీ భాగస్వామిగా ఎల్‌సిసిఎం అవతరించింది.

మధ్య స్థాయి నుండి జూనియర్ స్థాయి ప్రభుత్వ అధికారులు మరియు ఫ్రంట్‌లైన్ వర్కర్లతో సహా 5,000 మంది నిపుణులను ఎల్‌సిసిఎం కలిగి ఉంటుంది మరియు భారతదేశ వాతావరణ కట్టుబాట్లను సాధించడానికి సమన్వయ ప్రయత్నాల దిశగా వాతావరణ మార్పుల అనుసరణ మరియు ఉపశమన పరిష్కారాలను సాధించేందుకు వారిని సిద్ధం చేస్తుంది. భారతదేశ పట్టణ వాతావరణ లక్ష్యాల దిశగా గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సాధించిన విజయాలను కూడా ఈ ప్రయోగం గుర్తించింది.

కేంద్ర గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి, భారతీయ నగరాల్లోని వాతావరణ నాయకులలో సామర్థ్యాలను పెంపొందించడానికి లెర్నింగ్ ప్రోగ్రామ్ మరియు హాఫ్-డే వర్క్‌షాప్‌ను ఈరోజు ప్రారంభించారు.

తన ప్రధాన ప్రసంగంలో " నిన్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకున్న వెంటనే మేము ఈ రోజు (ఎల్‌సిసిఎం) కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సముచితం మరియు యుక్తమైనది. ఈ కార్యక్రమం వాతావరణ మార్పులను ఎదుర్కోవడమే కాకుండా మన ఆర్థిక పరిస్థితులను నెరవేర్చే స్థిరమైన అభివృద్ధి యొక్క కొత్త మార్గాన్ని నిర్మించడానికి ప్రభుత్వ జోక్యాల యొక్క సుదీర్ఘ వరుసలో మరొక చొరవ" అని తెలిపారు

శ్రీ పూరి మాట్లాడుతూ " గత ఎనిమిదేళ్లలో సుస్థిరత ఎజెండాను ముందుకు తీసుకెళ్లడంలో మోదీ ప్రభుత్వం అనేక ఖచ్చితమైన చర్యలు తీసుకుంది. గ్లాస్గోలో జరిగిన కాప్26లో 2070 నాటికి భారతదేశం నికర-సున్నా ఉద్గార దేశంగా మారుతుందని భావించే పంచ్ అమృత్ కార్యాచరణ ప్రణాళిక ద్వారా వాతావరణ మార్పుపై భారతదేశం యొక్క దూకుడు ఎజెండాను పిఎం ప్రకటించారు. ఈ రోజు ప్రారంభించబడిన ఎల్‌సిసిఎం కార్యక్రమం వందలాది మంది వాతావరణ నాయకులను గుర్తించడానికి ప్రయత్నిస్తుంది. ఈ నాయకులు వారి శిక్షణ పరంగా ఎలా దృష్టి సారిస్తారు మరియు వారు ఎలా ముందుకు వెళతారు అనే దానిపై దృష్టి పెడతారు. మేము దీని గురించి ఆలోచిస్తున్నామనే వాస్తవం ఒక విప్లవాత్మక అడుగు.

గత సంవత్సరం కాప్26 వద్ద, 1.5 డిగ్రీల సెల్సియస్ లక్ష్యాలను చేరుకోవడానికి భారతదేశ సహకారాన్ని విస్తరింపజేస్తూ ప్రపంచ నాయకులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఐదు రెట్లు వ్యూహం - పంచ్ అమృత్ - ప్రతిపాదించారు. ఆ దిశలో భాగంగా ఎల్‌సిసిఎం ప్రోగ్రామ్, యునైటెడ్ నేషన్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (యూఎన్ఈపీ) మరియు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి) భాగస్వామ్యంతో రూపొందించబడింది మరియు అమలు చేయబడుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి భారతదేశం యొక్క శ్రామిక శక్తిని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఎల్‌సిసిఎం అనేది సమర్థవంతమైన వాతావరణ చర్యను అందించడానికి నైపుణ్యం మరియు తమను తాము సిద్ధం చేసుకోవాలని చూస్తున్న పట్టణ అభ్యాసకుల కోసం ఒక మిశ్రమ అభ్యాస కార్యక్రమం. ఈ కార్యక్రమంలో నాలుగు దశలు ఉన్నాయి: మొదటి దశ- ఎనిమిది వారాలలో పూర్తి చేయగల ఆన్‌లైన్ లెర్నింగ్ మాడ్యూల్; తదుపరిది నాలుగు నుండి ఆరు రోజుల పాటు ముఖాముఖి సెషన్‌లను కలిగి ఉంటుంది; మూడవ దశ పాల్గొనేవారిని ఆరు నుండి ఎనిమిది నెలల పాటు ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని మరియు ఎక్స్‌పోజర్ సందర్శనలకు హాజరు కావాలని చెబుతుంది; మరియు చివరి దశలో నెట్‌వర్కింగ్ మరియు అభ్యాస కమ్యూనిటీని స్థాపించడం ఉంటాయి.

ఎన్ఐయూఏ యొక్క కెపాసిటీ బిల్డింగ్ విభాగం నేషనల్ అర్బన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ (ఎన్‌యుఎల్‌పి)లో ఆన్‌లైన్ లెర్నింగ్ హోస్ట్ చేయబడుతుంది. దీనిని ఏటీఐ, మైసూరు కూడా హోస్ట్ చేస్తుంది మరియు మద్దతు ఇస్తుంది. రాబోయే కొద్ది నెలల్లో భారతదేశం అంతటా ఏటీఐలతో ఇలాంటి అవగాహన ఒప్పందాలపై సంతకం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం.

పట్టణ పర్యావరణ రంగంలో ఎన్ఐయూఏ సాధించిన మరో మైలురాయిని జరుపుకోవడానికి మిస్టర్ పూరీ క్లైమేట్ డేటా అబ్జర్వేటరీ 2.0 వెబ్‌సైట్, పబ్లిక్ స్పేస్‌లపై నాలెడ్జ్ ప్రోడక్ట్, అర్బన్ అవుట్‌కమ్స్ ఫ్రేమ్‌వర్క్ 2022 - డేటా కలెక్షన్ పోర్టల్ మరియు సిటిజెన్ ఎంగేజ్‌మెంట్ ఫర్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ కాంపెండియంను కూడా ప్రారంభించారు. నేషనల్ క్లైమేట్ ఫోటోగ్రఫీ అవార్డు విజేతలు మరియు ట్రాన్స్‌పోర్ట్ 4ఆల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ కోసం స్టేజ్ వన్ క్వాలిఫైయింగ్ సిటీలు కూడా ప్రకటించబడ్డాయి.

ఎంఓహెచ్‌యూఏ జాయింట్ సెక్రటరీ శ్రీ కునాల్ కుమార్ మాట్లాడుతూ " భారత వాతావరణ మార్పు లక్ష్యాలను సాధించడానికి, మనకు ఆవిష్కరణ, భాగస్వామ్యం, సాంకేతికత, ఇంటిగ్రేషన్ మరియు కెపాసిటీ ఆప్టిమైజేషన్ అవసరం. మేము ఇప్పటికే స్మార్ట్ సిటీస్ మిషన్‌తో సహా భారత ప్రభుత్వం యొక్క వివిధ మిషన్ల ద్వారా ఈ ప్రయాణాన్ని ప్రారంభించాము. ఎంఓహెచ్‌యూఏ, ఫ్రెంచ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏఎఫ్‌డి), యూరోపియన్ యూనియన్ మరియు ఎన్ఐయూఏ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం పర్యావరణ మరియు సామాజిక భద్రతలతో సహా పట్టణ రంగం అంతటా ప్రాజెక్ట్ నిర్వహణ సాధనాలు మరియు ఫ్రేమ్‌వర్క్‌లను అభివృద్ధి చేసింది. లీడర్స్ ఇన్ క్లైమేట్ చేంజ్ మేనేజ్‌మెంట్ (ఎల్‌సీసీఎం) సిటీస్ ప్రోగ్రామ్‌కి కనెక్ట్ చేయబడింది. ఎల్‌సీసీఎం ప్రోగ్రామ్ యొక్క మొదటి కోహోర్ట్‌లో 12 నగరాల నుండి పాల్గొనేవారు సిటీస్ ప్రోగ్రామ్ కింద సహాయం పొందుతారు. ఎల్‌సీసీఎం సిటీస్ 2.0లో అంతర్భాగంగా మారుతుంది, ఎందుకంటే ఇది సామర్థ్యాన్ని పెంపొందించే విభాగంగా పని చేస్తుంది.

కర్ణాటక ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి మరియు ఏటీఐ మైసూరు డీజీ శ్రీమతి వి. మంజుల మాట్లాడుతూ " కర్ణాటకలో ఒక ప్రధాన శిక్షణా సంస్థగా, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కోసం స్థాపించబడిన కేంద్రంతో మేము ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాము. ఎల్‌సీసీఎంలో విస్తృతమైన రాష్ట్ర స్థాయి శిక్షణా భాగస్వామి కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు మరియు ఎల్‌సీసీఎం కోసం జాతీయ స్థాయిలో శ్రేష్ఠత కేంద్రంగా ఎదగడానికి మేము ఈ సహకారాన్ని మరియు ఈ ప్రక్రియలో పొందిన అనుభవాన్ని స్ప్రింగ్‌బోర్డ్‌గా ఉపయోగించుకోవాలని భావిస్తున్నాము" అని తెలిపారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ డైరెక్టర్ శ్రీ హితేష్ వైద్య మాట్లాడుతూ, "భారతదేశంలో పట్టణ రంగాల వైపు పెట్టుబడుల రేటు ఉదాహరణకు స్మార్ట్ సిటీల ప్రోగ్రామ్ కోసం వి30 బిలియన్ల దృష్ట్యా ప్రస్తుతమున్న మరియు భవిష్యత్తులో చేసే పెట్టుబడులలో వాతావరణ చర్యలను చేర్చాల్సిన అవసరం ఉంది.

స్థిరమైన అభివృద్ధిని నిర్ధారించడానికి సామాజిక మరియు పర్యావరణ సేవలు చాలా ముఖ్యమైనవి. ఎల్‌సీసీఎం ద్వారా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్, వాతావరణ మార్పు సమస్యలకు సంబంధించి పట్టణ సమస్యల యొక్క డైనమిక్ డిస్కోర్స్‌పై సామర్థ్యాలను మరియు జ్ఞాన వ్యాప్తిని పెంచే లక్ష్యంతో పని చేస్తుంది."అని తెలిపారు.

ఎల్‌సీసీఎం కార్యక్రమంతో పాటు దాని నిర్మాణం మరియు భారతదేశంలో పట్టణ వాతావరణ నాయకత్వ నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించబడింది. ఈ నేపథ్యంలో డబ్ల్యూఆర్ఐ ఇండియా సీఈఓ డాక్టర్ ఓపీ అగర్వాల్ మాట్లాడుతూ "మధ్యస్థాయి కెరీర్ నిపుణుల కోసం సామర్థ్యాన్ని పెంపొందించడంలో ప్రధాన సవాలు సరైన రకమైన బోధనను ఉపయోగించడం ఆ ఉపన్యాసాలు వినడం ద్వారా కాకుండా అనుభవపూర్వకంగా చేయడం ద్వారా నేర్చుకోవడాన్ని ప్రోత్సహించే బోధనా శైలిని ఎల్‌సీసీఎంపూర్తిగా గుర్తించింది మరియు ఈ రకమైన బోధనా విధానాన్ని అవలంబించింది."అని తెలిపారు.

లాంచ్ ఈవెంట్ తర్వాత ఈ హాఫ్-డే వర్క్‌షాప్‌ని ఉద్దేశించి ఎన్ఐయూఏ డైరెక్టర్ శ్రీ హితేష్ వైద్య ప్రసంగించారు.

అర్బన్ సెక్టార్‌లో కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్‌ను ఎంకరేజ్ చేయడంలో సంస్థ పాత్ర గురించి ఆయన మాట్లాడారు. భారతీయ నగరాల్లో వాతావరణ నాయకత్వానికి సంబంధించిన సామర్థ్యాలపై చర్చా కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు డాక్టర్ బీఆర్ మమత, జేటీ డైరెక్టర్ జనరల్, ఏటీఐ, మైసూరు; శ్రీ హితేష్ వైద్య, డైరెక్టర్, ఎన్ఐయూఏ అతుల్ బగై, కంట్రీ హెడ్, యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్, ఇండియా; అన్సు భరద్వాజ్, సీఈఓ, శక్తి సస్టైనబుల్ ఎనర్జీ ఫౌండేషన్; డాక్టర్ సంజీవ్ చద్దా, ప్రొఫెసర్ మరియు హెడ్, అర్బన్ డెవలప్‌మెంట్ సెంటర్ మరియు లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ సెంటర్, మహాత్మా గాంధీ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్; మరియు రెజిత్ మాథ్యూస్, ప్రోగ్రామ్ డైరెక్టర్, అర్బన్ డెవలప్‌మెంట్, డబ్ల్యూఆర్ఐ ఇండియా పాల్గొన్నారు.

వాతావరణ మార్పుల నిర్వహణలో నాయకులు (ఎల్‌సీసీఎం) గురించి:

లీడర్స్ ఇన్ క్లైమేట్ చేంజ్ మేనేజ్‌మెంట్ అనేది కెపాసిటీ-బిల్డింగ్ ప్రోగ్రాం. ఇది సెక్టార్‌లు మరియు భౌగోళిక ప్రాంతాలలో - వాతావరణ చర్యను చాంపియన్ చేయడానికి మరియు నడిపించడానికి నాయకుల సమూహాన్ని నిర్మించడానికి ప్రయత్నిస్తుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ (ఎన్ఐయూఏ), వరల్డ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్ఐ) - ఇండియా, యునైటెడ్ నేషన్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (యూఎన్ఈపీ), మరియు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి) ద్వారా కోర్ పార్టనర్‌ల ద్వారా ప్రోగ్రామ్ రూపొందించబడింది మరియు అమలు చేయబడింది.

1976లో స్థాపించబడిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ (ఎన్ఐయూఏ) పట్టణ ప్రణాళిక మరియు అభివృద్ధిపై భారతదేశపు ప్రముఖ జాతీయ ఆలోచనా కేంద్రం. పట్టణ రంగంలో అత్యాధునిక పరిశోధనల ఉత్పత్తి మరియు వ్యాప్తికి కేంద్రంగా ఎన్ఐయూఏ వేగవంతమైన పట్టణీకరణ భారతదేశం యొక్క సవాళ్లను పరిష్కరించడానికి మరియు భవిష్యత్తులో మరింత సమగ్రమైన మరియు స్థిరమైన నగరాలకు మార్గం సుగమం చేయడానికి వినూత్న పరిష్కారాలను అందించడానికి ప్రయత్నిస్తుంది.

డబ్ల్యూఆర్ఐ ఇండియా, ఇండియా రిసోర్సెస్ ట్రస్ట్‌గా చట్టబద్ధంగా నమోదు చేయబడిన ఒక స్వతంత్ర స్వచ్ఛంద సంస్థ. పర్యావరణపరంగా మరియు సామాజికంగా సమానమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి లక్ష్య సమాచారాన్ని మరియు ఆచరణాత్మక ప్రతిపాదనలను అందిస్తుంది. దీని పని స్థిరమైన మరియు జీవించదగిన నగరాలను నిర్మించడం మరియు తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థ వైపు పని చేయడంపై దృష్టి పెడుతుంది. పరిశోధన, విశ్లేషణ మరియు సిఫార్సుల ద్వారా డబ్ల్యూఆర్ఐ భూమిని రక్షించడానికి, జీవనోపాధిని

4 రోజుల్లో ఢిల్లీ రాజధానిలో వానలు

న్యూఢిల్లీ, జూన్ 7:ఢిల్లీ ప్రజలకు గుడ్‌న్యూస్.. ఈ నెల 11 నుంచి హీట్‌వేవ్ సిచ్యుయేషన్ కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. ఇక ఢిల్లీ ప్రజలకు ఉక్కపోత నుంచి ఉపశమనం కలిగించే వార్తను వాతావరణశాఖ తీసుకొచ్చింది. అయితే.. అప్పటిదాకా అంటే మరో నాలుగు రోజులపాటు దేశ రాజధాని ఢిల్లీలో టెంపరేచర్లు 44 డిగ్రీల నుంచి 46 డిగ్రీల దాకా పెరుగుతాయని సీనియర్? సైంటిస్ట్ ఆర్‌కే జెనామణి తెలిపారు. జూన్ 9 వరకు కొన్ని ప్రాంతాల్లో హీట్‌వేవ్ పరిస్థితులు కొనసాగుతాయని జెనామణి చెప్పారు. ఆ తర్వాతకొన్ని ప్రాంతాలలో ఆకాశం మేఘావృతమై.. తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

"ఢిల్లీలో ఉష్ణోగ్రత 44 నుండి 46 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటుంది. జూన్ 8 నుండి 9 వరకు పలు ప్రదేశాలలో వేడిగాలుల తీవ్రత బాగానే ఉంటుంది. జూన్ 11నుంచి వానలు పడే అవకాశాలున్నాయి. వేడిగాలులు తగ్గుముఖంపడతాయి" అని జ

చూపు

బి.ఎస్. రాములు

6

"ఈ నవలలో ఎన్నో పాత్రలు. కొన్ని సజీవ పాత్రలు. మరికొన్ని మాజీ ప్రధాని పీ.వీ. రాసిన 'లోపలి మనిషి' నవలలోలాగ సజీవ పాత్రలను కలగా పులగం చేసిన చిత్రణ. కొన్ని ఊహాత్మక పాత్రలు. కొన్ని ఆదర్శ పాత్రలు. వీటిక్కూడా మూలరూపాలు... లేకపోలేదు" అని రచయిత బి.యస్. రాములు అన్నారు. ఆలోచింపజేసి, చైతన్య పరచే ఈ 'చూపు' నవలను ప్రతిరోజు నేటినిజం పాఠకులకోసం...

– సంపాదకులు.

ప్రేమించడానికి స్వేచ్ఛ ఒక్కటే చాలదు. ధైర్యం కూడా ఉండాలి. 'స్వేచ్ఛ ఒక రిస్కు' అనుకుంది మానస.

అందుకే తాను ఓయూ క్యాంపస్‌లో ఎవరినీ ప్రేమించలేక పోయింది.

ప్రేమించానని అన్న వారిని నమ్మలేకపోయింది.

ఎవరి ప్రేమలోనూ పడలేకపోయింది.

వయసు తెచ్చిన అందాలతో పాటు ధైర్యం ఉంటేనే ప్రేమించే రిస్కు తీసుకోవడం సాధ్యం అనుకొంది మానస.

×××

ఆరోజు ఎందుకో ప్రత్యేకంగా తీరికగా కొడుకు విజయేందర్ గురించి కూతురు జయతో, మానసతో అనేక విషయాలు చెప్పుకుంటూ వచ్చింది తల్లి సుజాత.

మానస, జయ చిన్ననాటి స్నేహితులు కావడంతో ఇద్దర్నీ కూర్చోబెట్టి ఆమాటా, ఈ మాటా మాట్లాడుతూ... విజయేందర్ నీహారికల ప్రేమ గురించి వివరంగా సుజాత చెప్పుకొచ్చింది.

సుజాత ఆంటీ విజయేందర్ నీహారికల గురించి ఎందుకు ప్రత్యేకంగా చెప్పిందో మానస ఊహకు అందలేదు.

అదే విషయం సుజాత ఆంటీని అడిగింది మానస. భాస్కర్ చెప్తేనే సుజాతకు విజయేందర్ నీహారికల ప్రేమ గురించి తెలిసిందట.

అన్నయ్య అలాంటివాడు కాదని అమ్మతో వాదనకు దిగింది కూతురు జయ.

సుజాతకు మాత్రం ఏం తెలుసు? వాళ్ళాయన కాంట్రాక్టర్ భాస్కర్ ఏది చెప్తే అదే నిజం అని నమ్ముతుంది.

విజయేందర్‌ను కాదని నీహారిక వేరొకర్ని పెళ్ళి చేసుకోవడం సుజాతకు అర్థం కాలేదు. నీహారిక పెళ్ళయి భర్తతో యుఎస్ఏకి వెళ్ళిపోయిందనే విషయం తెలియదు.

తన కొడుకు విజయేందర్ ప్రవర్తన నచ్చలేదని నీహారిక ఇలా చేసిందని తెలిశాక ఈ కాలం పిల్లలను ఎలా అర్థం చేసుకోవాలో అనుకుంది తల్లి సుజాత.

పూర్వం ఇలా వుండేది కాదు.

పార్వతి పెళ్ళి భార్య కాకపోయినా ఈయన పేరిటే జీవితమంతా అవమానాలు మోస్తూ వుండిపోవడం గొప్పవిషయం. విశ్వమోహన్ పుట్టాక ఒక్కరికే ఆపరేషన్ చేయించుకుందని తెలిసింది. పార్వతి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుందేమో... తన కన్నా బాగా ప్రేమిస్తుందేమో... లేకపోతే తనను కాదని ఆమెతో కొంతకాలం ఉండిపోవడం ఎలా జరుగుతుంది... అని పరిపరివిధాల ఆలోచనలు... చివరకు తనకు తానే రాజీపడిపోయింది.

వెనకట తమ కుటుంబాల్లో ఇది సహజంగా జరిగిపోయేది అనుకుంది. ఎవరూ ప్రశ్నించేవారు కాదు. కాలం మారినా నీహారిక విషయంలోనూ కాస్త అటు ఇటుగా ఇదే జరిగిందేమిటి... కాలం మారినా... మనుషులు మారలేదా... మనుషుల స్వభావాలు మారలేదా... ఆలోచనలో పడింది సుజాత... గతాన్ని గుర్తుచేసుకుంది. తన పాత భావాల్లో ఏదో కొత్త వెలుగు... కొత్త కోణం...

ఇప్పుడనిపిస్తోంది... తమ కోసం పార్వతి ఒక రకంగా తన గౌరవాన్ని త్యాగం చేసింది... ప్రేమ కోసం సర్వస్వాన్ని వదులుకుంది పార్వతి. ఆమె తన కుటుంబానికి దూరమైపోయింది. మొదట్లో పార్వతిని తాను ఈసడించుకుంది. సవతి అని తిట్టుకుంది. మనసులో తిట్టుకొని కూడా ఏమీ చేయలేని నిస్సహాయత. అడగడానికి సాక్ష్యాల్లేవు... ధైర్యంలేదు... అడిగి చేయగలిగేదేంలేదు...

తనకు మద్దతు ఇవ్వడానికి మనుషులు ఎవరూ లేరు. చెప్పుకోవడానికి ఆదర్శవంతులైన వాళ్ళు ఉండాలిగా!. తన పుట్టింట్లో వున్న సంస్కారం ఇంతకన్నా భిన్నంగా ఏమీ లేదు. వాళ్ళు ఏమని చెప్తారు అనుకుంది. కాలం గడిచిన కొద్దీ తనకు తాను రాజీపడిపోయింది.

ఇప్పుడు నీహారికను చూస్తుంటే పార్వతి చేసిన త్యాగం ఏమిటో తెలుస్తోంది.

నీహారిక విజయేందర్‌ను ఇష్టపడి కూడా వదిలేసి వేరొకర్ని మంచి సంబంధమని చేసుకోవడం అరిగించుకోలేకపోయింది సుజాత.

అయినా పార్వతిలా మోసపోయే అవకాశం లేకుండా పెళ్ళి చేసుకొని వెళ్ళిపోయి మంచి పని చేసింది అనుకుంది సుజాత.

నీహారిక పెళ్ళి ఎలా జరిగిందో సుజాతకు తెలియదు... విజయేందర్ చెప్పడు...

ఎందుకు నీహారిక వెంటనే యుఎస్ఏకు వెళ్లిందో తెలియదు...

అసలు విషయం చెప్పే వారు లేరు.



ఎవరితో చర్చించలేక సుజాత మానస, జయలతో ఆ విషయాలు వెళ్లబోసుకుంది.

మానసలో సంఘర్షణ మొదలైంది.

మానస పట్ల జయ అన్నయ్య విజయేందర్ ఆకర్షితుడౌతున్న తీరును గమనించి, అతడ్ని అకస్మాత్తుగా హైదరాబాద్‌కు పంపి, అక్కడే ఉండమని తండ్రి భాస్కర్ చెప్పిన విషయం ఎవరికీ తెలియదు. మానసనుండి దూరం చేయడం కోసమే అలా పంపాడని విజయేందర్ ఊహకు అందలేదు. అక్కడ నీహారిక ప్రేమలో పడడం తల్లి సుజాత చెప్పేదాక మానసకు తెలియదు.

×××

జయ అన్నయ్య విజయేందర్ హైదరాబాద్‌లో హిమాయత్‌నగర్‌లో ఉంటున్నాడు. అనుకోకుండా కలిసిన నీహారికతో స్నేహం పెరిగి ప్రేమగా పరిమళించింది. బర్కత్‌పురాలో ఉంటూ లెక్చరర్‌గా పనిచేస్తున్న నీహారిక విజయే దర్‌ల ప్రేమలో పడ్డారు. విజయేందర్‌కు నీహారికతో కాలేజిలోనే పరిచయం. హైదరాబాద్ వచ్చాక స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు వచ్చినట్టుగా ఫీలయ్యాడు విజయేందర్.

పెళ్ళి చేసుకుందామని చేసిన ప్రతిపాదన అమ్మా నాన్నలు ఒప్పు కుంటారని భావించాడు విజయేందర్. డాడీ భాస్కర్ ఏ క్లాస్ కాంట్రాక్టర్ పారిశ్రామికవేత్తగా ఎదిగిన క్రమంలో ఎంతో సంస్కారం అలవర్చుకున్నాడు.

తన చిన్న భార్య పార్వతి కొడుకు విశ్వమోహన్‌ను తన కన్నా ఎక్కువగా ప్రేమిస్తూ అన్నీ సమకూరుస్తున్నాడు. తాను ప్రేమించిన అమ్మాయిని వద్దని అంటాడని ఎలా అనుకుంటాడు? అనుకున్నాడు విజయేందర్.

×××

బర్కత్‌పురా వైఎంసిఎ దారిలోని సందులో నీహారిక ఉంటోంది. ఎవరో పెద్దమనిషి పెళ్లిళ్ల పెద్దలా వచ్చి తనను తాను పరిచయం చేసుకున్నాడు. కాలేజికి బయలుదేరబోతున్నదల్లా ఆగిపోయింది నీహారిక.

"నీహారికా! విజయేందర్ నువ్వు అనుకున్నంత మంచివాడు కాదు. తండ్రీ కొడుకులు పైకి కనిపిస్తున్నంత మంచివాళ్లు కాదు. ఇష్టం లేని పెళ్ళి వల్ల నువ్వు చాలా కష్టాలు ఎదుర్కొంటవు. అత్తవారింట ఎన్నో ఆరళ్ళు ఎదుర్కొని ఆత్మహత్య పేరిట హత్య చేయబడుతున్నరు. మంటలకు గురవుతున్నరు.

పెళ్ళి ఎలా చేసుకున్నా, ఎక్కడ చేసుకున్నా మళ్ళీ అందరూ కలవక తప్పదు. కాంట్రాక్టులు, వ్యవహారాలు తండ్రీ కొడుకులు కలిసి చేయక తప్పదు. అందువల్ల నువ్వు నిత్యం మానసిక హింస ఎదుర్కోక తప్పదు. వాస్తవికంగా ఆలోచించు. నువ్వు అతడి ఆస్తిని ప్రేమిస్తున్నవా? వ్యక్తిత్వాన్ని ప్రేమిస్తున్నవా? స్నేహాన్ని ప్రేమిస్తున్నవా? జీవితాన్ని ప్రేమిస్తున్నవా? ఈ ప్రేమ ఇంత రిస్కుతో కూడుకున్నదో తెలుసా?" అని అడిగాడు పెద్దమనిషి.

నీహారికలో రకరకాల భావాలు. ఎందుకు అపరిచితుడు ఇవన్నీ చెపుతున్నాడో అర్థం కాలేదు. చర్చను ముగించాలనుకుంది. అయినా మర్యాదగానే చెప్పింది.

"అంకుల్! మేం నిజంగా ప్రేమించుకుంటున్నం. కేవలం ఆస్తిపాస్తులను చూసి కాదు. అతడికి ఎంత సంపద వుందో నాకేం తెలియదు. మీరు చెప్పే దాకా అతని కులం కూడా నాకు సరిగ్గా తెలియదు. తెలిసిన వారిని పెళ్ళి చేసుకోవడం మంచిదనుకున్న. అంతకుమించి మా మధ్య వేరే ఆలోచన లేదు. మేమిద్దరం ఓయులో క్లాస్‌మేట్స్‌మి కూడా."

నీహారిక తన నిర్మల హృదయాన్ని వెల్లడి చేసింది. వచ్చిన పెద్దమనిషి ఆత్మీయంగా చెప్పుకొచ్చాడు.

"నీహారికా! నిన్ను చూస్తే నా కూతురు తనిష్కను చూసినట్టుగానే వుంది. ఆమె యుఎస్ఏలో ఎమ్మెఎస్ చేస్తోంది. ఆమెకు తెలిసిన పిల్లవాడు ఇండియా సంబంధం కోసం చూస్తున్నడట. మీ క్యాస్టేనట... నిన్ను తప్పకుండా మెచ్చుతడు... ఇండియా వచ్చి పెళ్ళి చేసుకొని వెంటనే యుఎస్ఏకి తీసుకుపోతడట. నీ ఫోటో, బయోడేటా పంపుమంది తనిష్క. అన్నీ నేను చూసుకుంట" అని చాలాసేపు ఆ వివరాలు చెప్పుకొచ్చాడు.

×××

అలా నీహారికకు మంచి సంబంధాన్ని వెతికి పెళ్ళి జరిపించాడు ఆ పెద్దమనిషి. ఆ ఖర్చంతా భాస్కర్ అంకులే పెట్టుకున్నాడని ఎవరో అన్నారు. తల్లీకొడుకులకు ఈ విషయాలు తెలియవు. విజయేందర్‌కు తెలియకుండానే ఇదంతా తండ్రి భాస్కర్ వెనుకవుండి, కథ నడిపించాడని తర్వాత తెలిసింది.

... సుజాతకు నీహారిక, విజయేందర్‌ల ప్రేమ గురించి వివరించాడు భాస్కర్. అసలు విషయం చెప్పకుండా తప్పంతా నీహారికదే అని నమ్మించాడు భాస్కర్. సుజాత మానసతో తప్పకుండా చెప్తుందని భాస్కర్‌కు తెలుసు. మానస జయతో చర్చిస్తుందని తెలుసు. జయ విజయేందర్‌తో ఈ విషయం చర్చించే చొరవ లేదని కూడా భాస్కర్‌కు తెలుసు.

క్యారమ్స్‌లో స్ట్రైంగర్‌తో వేరే కాయిన్‌ను కొట్టాడు భాస్కర్. అది రెండు మూడు కాయిన్స్‌కి తాకి, పడాల్సిన కాయిన్ పడిపోయింది. భాస్కర్ అలా అనేక విషయాల్లో చాకచక్యంగా ప్రవర్తిస్తాడు. చాలా విషయాలు తనదాకా రాకుండానే పనులయ్యేట్టు చూసుకుంటాడు.

రాజకీయాల్లో సాధించిన అనుభవాలు కుటుంబంలోను, స్నేహాల్లోను భాస్కర్‌కు ఎంతగానో ఉపయోగపడతాయి. ఆయనకు జీవితం, రాజకీయాలు, కుటుంబం వేరువేరు విషయాలు కాదు. ఆయనకు నీహారిక పట్ల, విజయేందర్ పట్ల, వారి ప్రేమపట్ల కోపమేమీ లేదు. ద్వేషం కూడా లేదు.

ప్రేమ ఎంతదాకా దారితీస్తుందో భాస్కర్‌కు తెలుసు. జీవితాన్ని వదిలి ప్రేమకోసం తాను కొన్నేళ్ళు ఎలా పార్వతితో తిరిగాడో మర్చిపోలేదు. ప్రేమ ఎంత గొప్పదో, ఎంత బలమైనదో స్వయంగా తెలుసు. అందుకని తన స్వప్రయోజనాలను వదులుకోవడం కూడా ఇష్టంలేదు. నీహారిక తమ కుటుంబంలో ప్రవేశిస్తే తన కులంలో సంబంధాలు చాలా తగ్గిపోతాయి. పార్టీనర్స్, బంధుమిత్రులు అందరి మధ్య సంఘర్షణ పెరుగుతుంది. తమ బిజినెస్‌లు, కాంట్రాక్ట్‌లు, ఇండస్ట్రీస్ అతలాకుతలమవుతాయి.

తాను తన కులాన్ని, వర్గాన్ని వదులుకోదల్చుకోలేదు. నీహారిక ప్రవేశంతో ఈ సంబంధాలన్నీ సంఘర్షణకు గురవుతాయి. ఎదుగుతున్న సంబంధాలు వ్యాపారాలు, వ్యవహారాలు, రాజకీయాల్లో, అనేక మార్పులు, మలుపులు వస్తాయేమో... ఇంత రిస్కు తీసుకోవడం అవసరమా... తాను ఆ రిస్కు తీసుకొని ఎంతో కోల్పోయాడు... తనతోటివాళ్లు వందలకోట్లకు ఎదిగారు... తాను పార్వతి వెంట ప్రేమలో పడి కుటుంబాన్ని వదిలి భార్యాపిల్లల్ని వదిలి అందరితో ఎంత దూరమయ్యాడో, ఎన్ని కోల్పోయాడో జీవితంలో తెలిసివచ్చింది. విజయేందర్‌తో, నీహారికతో మళ్ళీ అలాంటి స్థితికి దిగజారిపోవడం ఇష్టం లేదు. భాస్కర్ ఇలా పరిపరివిధాలుగా ఆలోచించాడు.

పార్వతి గురించి ఎంత ప్రేమగా ఆలోచించాడో నీహారిక జీవితం గురించి కూడా అంతే వాత్సల్యంగా ఆలోచించాడు భాస్కర్. జయ, మానస, రమ్యల లాంటిదే నీహారిక. ప్రేమించడంలో నీహారిక తప్పేమీ లేదు. అది సహజంగా జరిగిపోయే విషయం.

నీహారికకు మంచి జీవితాన్ని ఇవ్వాలి. నీహారిక జీవితంలో తనను ఎన్నడూ తప్పు పట్టుకోకూడదు. జయకు, మానసకు తెలిసినా తనను ఎన్నడూ క్రూరుడుగా, నీచుడుగా భావించకూడదు. నిజానికి నీహారిక తన కూతురు లాంటిదే. నీహారికకు హాని తలపెట్టకూడదు. ఆమె మనసు, హృదయం గాయపడకూడదు. అని అనేకరకాలుగా ఆలోచించాడు భాస్కర్. తన మిత్రునితో చర్చించాడు. ఆ బాధ్యత తీసుకోమని కోరాడు.

విజయేందర్‌కు అప్పటికే ఒక సంబంధం చూసి పెట్టాడు భాస్కర్. వాళ్ళు చాలా పెద్ద పార్టీ. విజయేందర్‌కు ఆ సంబంధంతో ఉజ్జ్వల భవిష్యత్ ఉంటుంది అని ఆశ పడితే... ఇలా జరగడం... దాన్ని ఇలా పరిష్కరించడం...

అన్నయ్య విజయేందర్ అకస్మాత్తుగా హైదరాబాద్‌కు అడ్రస్ ఎందుకు మార్చాడో జయకు తెలియదు. విజయేందర్‌కు ఫోన్‌లు చేసే అలవాటు లేదు. మానస విజయేందర్ స్వభావాన్ని అర్థం చేసుకోలేకపోయింది. తనతో కొంతకాలం చనువు తీసుకున్నట్టు అనిపించింది. అకస్మాత్తుగా హైదరాబాద్‌కు వెళ్ళిపోయాడు ఆ తర్వాత ఫోన్‌లేదు, సమాచారం లేదు...

విజయేందర్‌కు తెలియకుండానే ఇదంతా భాస్కర్ వెనక ఉండి కథ నడిపించాడని తర్వాత తెలిసింది. ఎంతో ప్రేమగా, స్నేహంగా ఉండే భాస్కర్‌లో ఇలాంటి భావాలు ఎందుకున్నాయో తెలియదు. ఆ విషయం స్పష్టాస్పష్టంగా జయకు, మనోజ్‌కు తెలిసిపోయింది. అది తెలిశాక జయ, మనోజ్‌లు తమకు తామే పిరికివాళ్ళుగా మారిపోయినట్టున్నారు.

ప్రేమించడం ఒక రిస్క్ అనుకున్నారు. తెలిసిన కుటుంబాల్లోనే ఇష్టపడ్డారు. పెళ్లి చేసుకుందామనుకున్నారు. అందరూ అంగీకరిస్తారనే నమ్మారు. ఎందుకో గానీ.. ఏం జరిగిందో గానీ... ఎవరూ తిట్టకుండానే, కొట్టకుండానే ఇలా మారిపోవడం విచిత్రం... కాంట్రాక్టర్ భాస్కర్ కోరుకున్నది ఇదేనేమో!

×××

విజయేందర్ గురించి సుజాత ఆంటీ ఏం చెప్పదల్చుకున్నదో అర్థం కాక తల పట్టుకుంది మానస.

ఇంత జరిగాక మానస ప్రేమ మనసులోనే ఉండిపోయింది. తమ ప్రేమలు తీరం చేరని కెరటాలు అని తెలిసినా విజయేందర్‌పై ఇంకా ఏదో ఆశ...

'విజయేందర్‌కు సంబంధాలు వస్తున్నయి.' అని సుజాత ఆంటీ అన్నది. అవాక్కయిపోయింది మానస. హృదయంలో ఏదో సంఘర్షణ. ఎవరితో పంచుకోలేని భావాలు...

ఇష్టాయిష్టాలు, ప్రేమలు, స్నేహాలు ఊరికే ఏర్పడతాయా? ఎన్ని కలవాలి? అభిప్రాయాలు కలవాలి... సమయం కలవాలి... సందర్భం కలవాలి... మనస్సులు కలవాలి... ఎన్నో కలబోసుకోవాలి... అయినా పరిచయాలన్నీ స్నేహాలుగా ఎదగవు... స్నేహాలన్నీ ప్రేమదాకా పరిణ మించవు... ప్రేమదాకా వచ్చిందంటే ఎన్ని అడ్డంకులు దాటి ముందుకు సాగితే సాధ్యమవుతుంది... ఒక పూల తీగను సుతారంగా పెంచుకున్నట్టుగా ప్రేమను నిరంతరం సున్నితంగా కాపాడుకుంటూ రావాలి. నీరు పోస్తూ రావాలి. అది మొగ్గయి, పువ్వయి వికసిస్తుంది. ఆ పువ్వు కాయయై పండుకావడానికి, మరిన్ని కొండలు, లోయలు, నదులు, ప్రవాహాలు, సముద్రాలు, తుఫానులు, కరువులు, వరదలు అధిగమించాలో... అప్పుడు పెళ్లి... ఇంత కష్టపడి, ఇన్ని దశలు దాటి ముందుకు సాగిన ప్రేమ పెళ్లిగా సాకారం చెందకపోతే ఆ బతుకులో ఎంత వెలితి...

చేపల లారీ బోల్తా, క్షణాల్లో మాయమైన చేపలు.. మృగశిర కార్తెకు ముందే జనాలకు పండుగ!

హైదరాబాద్, జూన్ 7:మృగశిర కార్తె అనగానే తెలుగువారికి గుర్తుకు వచ్చేది ప్రధానంగా చేపలే. మృగశిర కార్తె రోజున చేపలు తింటే హెల్త్‌కి మంచిదని పెద్దలు చెబుతుంటారు. అందుకే మృగశిర కార్తె రోజు చేపల కోసం జనాలు ఎగబడుతారు. ఆ రోజు ఏ ఫిష్ మార్కెట్ చూసినా విపరీతమైన రద్దీ ఉంటుంది. మృగశిర కార్తె రాగానే వెదర్ కంప్లీట్‌గా మారిపోతుంది. వేసవి తాపం నుంచి జనాలకు ఉపశమనం లభిస్తుంది. వెదర్ కూల్ కావడంతో బాడీలో టెంపరేచర్ తగ్గిపోతుంది. దీంతో శరీరంలో హీట్ పెంచడానికి మృగశిర కార్తె రోజు నుంచి చేపలు ఎక్కువగా తింటారని టాక్. చేపలు తినడం వల్ల గుండె జబ్బులు, ఆస్తమా రోగులకు కాస్త బెటర్‌మెంట్ ఉంటుందని డాక్టర్లు కూడా చెబుతుంటారు. ఇక.. మృగశిర కార్తె ఎంట్రీకి రెండు, మూడు రోజుల ముందే జనాలు చేపల కోసం వేట షురూ చేస్తుంటారు. చేపలు ఎక్కడ దొరుకుతాయో ఆరా తీస్తుంటారు. అట్లాంటిది ఆ ఊరి జనానికి మాత్రం అనుకోని వరం తగిలింది. చేపలే వాళ్ల దగ్గరకి వచ్చి పడ్డాయి. ఇంకేం ఆ చేపల కోసం ప్రజలు ఎగబడ్డారు. అందినకాడికి తీసుకుని వెళ్లారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో ఈ ఘటన జరిగింది. చేపల లోడుతో వెళ్తున్న లారీ బూర్గంపాడులోని భద్రచాలం క్రాస్ రోడ్డు దగ్గర అదుపుతప్పి బోల్తా పడిపోయింది. దీంతో లారీ ఫుల్గీ కొట్టడంతో అందులోని చేపలన్నీ రోడ్డుపై పడిపోయాయి. లారీ ప్రమాదం గురించి తెలుసుకున్న స్థానికులు అక్కడి క్యూకట్టారు. రోడ్డుపై పడి ఉన్న చేపలను తీసుకెళ్లారు. బూర్గంపాడుతో పాటు సమీప గ్రామాల ప్రజలు నిమిషాల్లోనే చేపల లారీ దగ్గరకు చేరుకున్నారు. అందినకాడికి చేపలను తీసుకెళ్లారు. తెల్లారే మృగశిర కార్తె కావడంతో జనాలు చేపల కోసం ఎగబడ్డారు.

పిల్లలతో పాటు వృద్ధులు కూడా చేపలు తీసుకెళ్లడంలో పోటీ పడ్డారు. దీంతో లారీలో ఉన్న దాదాపు 4 వేల చేపలు కేవలం అరగంటలోనే ఖాళీ అయ్యాయి. కొందరైతే బస్తాల కొద్ది పట్టుకుపోయారు. దీంతో ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీగా వాహనాలు నిలిచి పోయి ట్రాఫిక్ జామ్ అయ్యింది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ని పునరుద్ధరించారు. ఏపీ నుంచి భద్రాచలం మీదుగా మహారాష్ట్రంలోని నాగపూర్ కు చేపల లోడుతో లారీ వెళుండగా ఈ ప్రమాదం జరిగింది.

సంక్షేమ పథకాలపై అవగాహన ఉండాలి

హైదరాబాద్, జూన్ 7: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న సూచించారు. ఈ మేరకు సోమవారం కార్ఖానాలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు పలు పథకాలపై ఎమ్మెల్యే సాయన్నను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సాయన్న మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం పథకాల అమలులో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే కంటోన్మెంట్‌లో సుమారు 4వేల మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద రూ.లక్షా 116లు అందించామని, సీఎంఆర్ఎఫ్ కింద సుమారు రూ. 20 కోట్ల వరకు బాధిత లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం సర్కారు సాయం అందినట్లు పేర్కొన్నారు. అదే విధంగా దాదాపు రూ.135 కోట్లతో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించడం జరిగిందని, మరోవైపు రసూల్‌పురాలోని నారాయణ జోపిడి సంఘం బస్తీలో రెండు రోజుల క్రితమే రూ. 23కోట్లతో 296 డబుల్ బెడ్ రూం ఇండ్లకు శంకుస్థాపన చేశామన్నారు.

సాలార్‌జంగ్ మ్యూజియంను సందర్శించిన ప్రధాన న్యాయమూర్తి

హైదరాబాద్, జూన్ 7: సాలార్‌జంగ్ మ్యూజియం, చౌమహల్లా ప్యాలెస్‌ను సోమవారం రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి సతీశ్ చంద్ర కుటుంబ సమేతంగా సందర్శించారు. వారికి మ్యూజియం డైరెక్టర్ నాగేందర్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీర్‌చౌక్ ఏసీపీ ప్రసాద్‌రావు, ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, ఇతర సిబ్బంది బందోబస్తును పర్యవేక్షించారు.

'శ్రీశ్రీ' సాహిత్యం – 'శ్రీశ్రీ' పై సాహిత్యం ప్రచురిస్తున్న
శ్రీశ్రీ సాహిత్యనిధి, విజయవాడ
www.64kalalu.com ఆధ్వర్యంలో
మహాకవి శ్రీశ్రీ
బొమ్మల పోటీ
క్యారికేచర్స్ / పోర్ట్రయిట్స్ కు ఆహ్వానం
క్యారికేచర్ విభాగం బహుమతులు
ప్రథమ బహుమతి – రూ. 3000/-
ద్వితీయ బహుమతి – రూ. 2000/-
తృతీయ బహుమతి – రూ. 1000/-
పోర్ట్రయిట్స్ విభాగం బహుమతులు
ప్రథమ బహుమతి – రూ. 3000/-
ద్వితీయ బహుమతి – రూ. 2000/-
తృతీయ బహుమతి – రూ. 1000/-
ప్రోత్సాహక బహుమతులు ఒక్కొక్క విభాగంలో 5 (ఒక్కొక్కరికి రూ. 500/-)
పోటీ బొమ్మలతో వెలువడే 'ప్రత్యేక సంచిక' పోటీలో పాల్గొన్న వారందరికీ బహూకరించబడును.
చిత్రాలు పంపవలసిన చివరి తేదీ జూన్ 30, 2022
ఈ పోటీ కోసం చిత్రించిన బొమ్మలు మాత్రమే పంపించాలి.
శ్రీశ్రీ ఫొటోలు కావలసిన వారు, మరిన్ని వివరాలకు: 92462 77375 / 98852 89995
బొమ్మలు A4 సైజ్‌లో రంగుల్లో, రేఖాచిత్రాల్లో, డిజిటల్ మీడియాలో... ఎలా అయినా చిత్రించవచ్చు.
e-mail to artistkalasagar@gmail.com with 300 (dpi) resolution Jpg / Tiff format

ఈ నెల 8న బ్యాంకుల సమన్వయంతో అవుట్ రీచ్ కార్యక్రమం ...!

-పోతిరెడ్డి పల్లి ఎక్స్ రోడ్ లో గల రైతు వేదిక లో అన్ని బ్యాంకుల తో అవుట్ రీచ్ ప్రోగ్రాం.
-జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ గోపాల్ రెడ్డి.

సంగారెడ్డి,జూన్ 7 (నేటి నిజం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆస్ ఫైనాన్స్ వారి ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర బ్యాంకుల సమన్వయ సమితి మార్గదర్శకాల మేరకు ఈ నెల 8న సంగారెడ్డిలో పోతిరెడ్డి పల్లి ఎక్స్ రోడ్ లోని రైతు వేదిక భవనంలో జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకుల సమన్వయంతో అవుట్ రీచ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లూ లీడ్ డిస్ట్రిక్ చీఫ్ మేనేజర్ గోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో బ్యాంకుల ద్వారా ఇచ్చే వివిధ రుణాల గురించి (పంట రుణాలు, విద్య రుణాలు, గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, బ్యాంకు లింకేజిల ప్రభుత్వ పథకాల గురించి, సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ గురించి, ముద్ర, స్టాండ్ అప్ ఇండియా,తదితర రుణాలు) పై అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా బ్యాంకులు అప్లికేషన్లు కూడా తీసుకుంటారని తెలిపారు.

జిల్లా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని,ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జూన్ 14న సదరం శిబిరం..!!

సంగారెడ్డి, జూన్ 07 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల మూడవ మంగళవారం నాడు నిర్వహించు సదరం శిబిరాన్ని జూన్ నెలకు సంబంధించి రెండవ మంగళవారం (14.06.2022) నాడు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గాయత్రి దేవి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

సంబంధిత స్లాట్స్ 09.06.2022న కేటాయించడం జరుగుతుందన్నారు. మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని సదరం శిబిరానికి హాజరు కావాలని ఆమె సూచించారు.

అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా అన్ని జిలాలో క్రెడిట్ ఔట్రీచ్ కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 7:అమృత మహోత్సవాల్లో భాగంగా రేపు, 8 జూన్, 2022 రోజున దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా భారీ క్రెడిట్ ఔట్‌రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దేశంలోని అన్ని జిల్లాలు క్రెడిట్ సౌకర్యం, వివిధ ప్రభుత్వ పథకాలలో నమోదుపై వారి సందేహాలతో వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఈ జిల్లా స్థాయి కార్యక్రమాలను అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీలు (ఎస్ఎల్‌బీసీ లు) సమన్వయం చేస్తున్నాయి.

అమృత మహోత్సవాల్లో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఐకానిక్ వీక్ వేడుకలను జూన్ 6 నుంచి 12 వరకు నిర్వహిస్తోంది. ఈ ఉత్సవాలు దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గౌరవ ప్రధానమంత్రి ప్రారంభించారు.

ఈ జిల్లా స్థాయి అమృత మహోత్సవాల వేడుకను దేశంలోని అన్ని ప్రాంతాలకు సిబ్బంది, కస్టమర్లు, పెద్ద సంఖ్యలో ప్రజల భాగస్వామ్యంతో తీసుకెళ్లేందుకు ఉద్దేశించబడ్డాయి. క్రెడిట్ ఔట్రీచ్, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, మరియు అటల్ పెన్షన్ యోజనలోని జన్ సురక్ష పథకాలలో నమోదు, వినియోగదారులకు అవగాహన మరియు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీలు నిర్వహించనుంది.

ఐకానిక్ వీక్‌లో రేపు మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవ నిర్వహణ

న్యూఢిల్లీ, జూన్ 7:కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డ్ (సిబిఐసి), ఆర్థిక మంత్రిత్వ శాఖ 75 ఏళ్ల స్వాంత్రంత్ర్య ఉత్సవాల్లో భాగంగా యొక్క "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" ఉత్సవాల ఐకానిక్ వీక్‌లో రేపు (08.06.2022) మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా 14 ప్రాంతాల్లో దాదాపు 42,000 కిలోల మాదకద్రవ్యాలను ధ్వంసం చేయనున్నారు.

కేంద్ర ఆర్థిక ఉ కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గౌహతి, లక్నో, ముంబై, ముంద్రా/కాండ్లా, పట్నా మరియు సిలిగురిలో జరిగే మాదక ద్రవ్యాలను ధ్వంసం చేసే ప్రక్రియను వర్చువల్ వేదికగా పరిశీలిస్తారు. అనంతరం అధికారులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

తొలకరి రాకతో రైతుల్లో సంతోషం.. స్పీడందుకుంటున్న సాగు పనులు

అమరావతి, జూన్ 7:సహకరిస్తున్న ప్రకృతితోపాటు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత మేడి పట్టి ముందస్తు ఏరువాకకు అన్నదాతలు ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నారు. కేరళపై విస్తరించిన నైరుతి పవనాలు మరో రెండు, మూడు రోజుల్లో రాష్ట్రాన్ని తాకనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో కాడెద్దులతో అన్నదాతలు ముందస్తుకు సన్నద్ధమయ్యారు. ఈసారి వాతావరణం బాగా అనుకూలించి ముందస్తుగా రుతు పవనాల రాకతో వేగంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం విత్తనాల నుంచి ఎరువుల దాకా సర్వం సిద్ధం చేసి ఇప్పటికే రైతన్నలకు అందుబాటులో ఉంచింది. ముందస్తు ఖరీఫ్ సాగు కోసం రాష్ట్రవ్యాప్తంగా వేరుశనగ విత్తనాల పంపిణీ జోరుగా సాగుతుండగా వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా పరితోపాటు ఇతర పంటల విత్తనాల పంపిణీ ప్రారంభమయ్యాయి. తొలిసారిగా ఆర్బీకేల్లో పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాల పంపిణీ కూడా జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు ముందస్తు ఖరీఫ్‌కు అనుగుణంగా ఎరువులను కేటాయించేందుకు కేంద్రం అంగీకరించడంతో జూన్-జూలై నెలల్లో డిమాండ్‌కు సరిపడా నిల్వ చేసేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. మరోవైపు సాగునీటి ప్రణాళికకు అనుగుణంగా గోదావరి డెల్టాకు ఇప్పటికే ప్రభుత్వం నీటిని విడుదల చేసింది. కృష్ణా డెల్టాతోపాటు గుంటూరు ఛానెల్‌కు కూడా ఈనెల 10వ తేదీ తరువాత విడుదల చేసేందుకు కసరత్తు చేస్తోంది.

బండి సంజయ్‌ని బీజేపీ సస్పెండ్ చేయాలి : వివేకానంద

హైదరాబాద్, జూన్ 7: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద డిమాండ్ చేశారు. లేదంటే వ్యాఖ్యలపై ప్రభుత్వమే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోదని స్పష్టం చేశారు. మంగళవారం టీఆర్ఎల్పీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ప్రభాకర్‌రావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన బండి సంజయ్ వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. పిచ్చోడిచేతిలో రాయిలా బీజేపీని బండి సంజయ్ చేతిలో పెట్టారని ఆరోపించారు. 'శవాలు దొరికితే మీవే?శివాలు దొరికితే మావే' అని చేసిన వ్యాఖ్యలు బండి వ్యక్తిగతమా..? పార్టీ విధానమా? స్పష్టం చేయాలన్నారు.

బీజేపీ ఎంత సేపు మతం.. కులం అంటూ రాజకీయాలు చేసి ప్రజలను రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ దగ్గరి నుంచి కేంద్రమంత్రులు, ఎంపీలు ఇలా అన్నిస్థాయిల్లో అబద్ధాలు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర పథకాలను కాపీ కొట్టడమే కాకుండా.. ఆ పథకాలన్నీ తామే ప్రవేశపెట్టామని కేంద్రం నిస్సిగ్గుగా చెప్పుకుంటుందని విమర్శించారు. మిషన్ భగీరథ పథకాన్ని కాపీ కొట్టి జల్‌జీవన్ మిషన్ అని పేరుపెట్టుకున్నారని, ఆరోగ్యశ్రీ పథకాన్ని వైఎస్సార్ ప్రవేశపెట్టారని, ఆ స్ఫూర్తిని తాము కొనసాగిస్తామని కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అల్లూరి సీతారామరాజును సైతం తెలంగాణ కోసం కొట్లాడంటూ అమిత్‌షా అసత్యాలు ప్రచారం చేయగలరని ఎద్దేవా చేశారు.

యూపీలో మంచిపనులు చేయటంతో యోగీ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చిందని హైదరాబాద్ గడ్డ మీద చెప్పిన ప్రధాని మోదీకి సీఎం.. కేసీఆర్ అద్భుత పనితీరును తెలంగాణ ప్రజలు ఆశీర్వదించటంతో రెండుసార్లు అధికారాన్ని చేపట్టిన విషయాన్ని విస్మరించారన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తనేం చేస్తున్నారో తనకే తెలియడం లేదని, అందుకే కన్ఫ్యూజన్‌రెడ్డిగా మారాడని ఆయన విమర్శించారు. కేంద్రమంత్రులు, ఎంపీలకు అసత్యాలు ఎలా మాట్లాడో శిక్షణ ఇచ్చిన మోదీ ఏకంగా జీహెచ్ఎంసీ కార్పొరేటర్లకు అవే పాఠాలు చెప్పేందుకు సిద్ధపడ్డారని ఎమ్మెల్యే ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఘటనపై రాజకీయాలు చేయొద్దని సూచించారు. ఈ విషయంలో చట్టం తనపని తాను చేసుకుంటూ వెళ్తోందని, న్యాయవ్యవస్థపై అపారమైన నమ్మకం ఉన్న రఘునందన్‌రావు లాంటి వాళ్లు దీనిపై రాద్ధాంతం చేయడం సరికాదన్నారు.

ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగర అభివృద్ధికి ఏమాత్రం సహకరించకుండా, రాష్ట్ర ప్రగతి కసం పాటుపడని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ కార్పొరేటర్లతో మోదీ ఫోటోలకు ఫోజులు ఇచ్చి పంపకుండా హైదరాబాద్ అభివృద్ధికి కనీసం రూ. 2వేల కోట్లు ఇచ్చి పంపాలని ఆయన డిమాండ్ చేశారు. రూ.2వేల కోట్లు హైదరాబాద్‌కు బీజేపీ కార్పొరేటర్లు తెస్తే తాము ఎయిర్ పోర్టుకు వెళ్లి కార్పొరేటర్లకు పూలమాల వేసి స్వాగతం పలుకుతామని చెప్పారు. బీజేపీకి టీఆర్ఎస్ మీదే కాకుండా యావత్ తెలంగాణ ప్రజల మీదే కోపం ఉందని, అందుకే ఆ పార్టీ నేతలు రాష్ట్రంపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు.

ఎల్లంపల్లితో చందుర్తి సస్యశ్యామలం

-రూ. 42 కోట్లతో మిగిలిన పనులు పూర్తి చేస్తాం
-ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, జూన్ 7 (నేటినిజం ప్రతినిధి):చందుర్తి మండలాన్ని సస్యశ్యామలం చేసింది టీఆరెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. మంగళవారం చందుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ ఎల్లంపల్లి ద్వారా చందుర్తి మండలం సస్యశ్యామలం అయ్యిందని, రూ. 42 కోట్లతో మిగిలిన ఎల్లంపల్లి పనులు పూర్తి చేస్తామన్నారు. దళిత బంధు కార్యక్రమాన్ని పారదర్శకంగా చేస్తున్నామన్నారు. అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూం ఇండ్లు కేటాయిస్తామన్నారు. ఈ.జీ.ఎస్ నిధులు మండలానికి 1.55 కోట్లు వచ్చాయని, మరో 60 లక్షలు రానున్నాయని, మండలంలోని ప్రధాన రోడ్ల నిర్మాణానికి నిధులు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, అవసరమైన గ్రామ సచివాలయాలకు ప్రతిపాదనలు పంపామని, చందుర్తిలో త్వరలో నూతన పీ.హెచ.సీ నిర్మాణం కానున్నదన్నారు. 108 అంబులెన్స్ కూడా అందుబాటులోకి వచ్చిందని, వేములవాడలో 100 పడకల ఆసుపత్రి అత్యాధునిక సేవలు అందిస్తోందన్నారు. కరోనా వచ్చి కొన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా ఎక్కడా సంక్షేమం అడగలేదని 9,062 మందికి 20.62 కోట్లు రైతు బంధు జమ అయ్యిందని, 1082 మందికి 10.12 కోట్లు కళ్యాణ లక్ష్మీ ద్వారా ఆడపడుచులకు అందాయన్నారు. మండలంలో 8,562 మందికి పెన్షన్లు అందుతున్నాయన్నారు. మన ఊరు - మన బడి ద్వార సుమారు 1.50 కోట్లు మంజూరు అయ్యాయని, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. నా నిధులలో అగ్రభాగం ఆర్.ఓ ప్లాంట్స్, మహిళా సంఘాలకు, కుల సంఘ భవనాలకు ప్రాధాన్యతమిస్తానన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించుకొని మన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనందరం తీసుకోవాలని అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గంలో ప్రతిపక్షాలు కొట్లాడేది 2వ స్థానం 3వ స్థానం కోసమే అని తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ రెండు పార్టీలు భూతద్దంలో చూసిన దొరకని వీళ్ళు ఇవ్వాళ అబద్దాలు మాట్లాడుతున్నారని అన్నారు. ప్రతిపక్షాలు మితి మీరు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నాకు అభివృద్ధి, ప్రజలు, కార్యకర్తలే తప్ప వేరే ధ్యాసలేదన్నారు. టి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలం, నాయకులం, ప్రజా ప్రతినిధులందరం కలిసికట్టుగా ఉండి ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేద్దామని అన్నారు.

ఈ కార్యక్రమంలో చెందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య, మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, రుద్రంగి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొన్నాల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దప్పుల అశోక్, సర్పంచులు ఫోరమ్ అధ్యక్షులు కమలాకర్ రావు, పాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మండల సర్పంచ్లు, ఎంపిటిసీలు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

5వ విడత పల్లె ప్రగతి లో భాగంగా రాయికోడ్ మండలములో పర్యటించిన అధనపు కలెక్టర్ రాజర్షి షా

సంగారెడ్డి జూన్ 7 (నేటి నిజం ప్రతినిధి) 5వ విడత పల్లె ప్రగతి లో భాగము గా రాయికోడ్ మండలము లో జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ రాజర్షి షా పర్యటించారు.

సోమవారం ఆయన సింగీతం గ్రామ పంచాయతీ లో నిర్మిస్తున్న గ్రామీణ క్రీడా ప్రాంగణం ను పరిశీలించి పక్కనే ఇంకా ఖాళీ స్థలం వుండడం తో స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి జహీరాబాద్ తో మాట్లాడి 1 ఎకరం స్థలం క్రీడా ప్రాంగణం కొరకు కేటాయించాలని కోరారు.అనంతరం క్రీడా ప్రాంగణం చుట్టూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పక్కనే వున్న పల్లె ప్రకృతి వనం ను పరిశీలించి మధ్యలో ఖాళీ స్థలం ఎక్కువగా వున్నందున ఇంకా మొక్కలు నాటాలని ఆదేశించారు. తరువాత నర్సరీ ని పరిశీలించగా మొక్కలు బాగానే వున్నాయని కానీ కన్వర్షన్ మొక్కలు తయారు చేసుకోవడం లో విఫలం అయినందున రెండు రోజులలో కన్వర్షన్ మొక్కలు వేరుగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ను పరిశీలించి అక్కడ వుంచిన పంచాయతీ వివరాలు పరిశీలించారు.

అక్కడి నుండి పీపడ్ పల్లీ గ్రామ పంచాయతీ లో ఎర్పాటు చేస్తున్న క్రీడా ప్రాంగణం మరియు నర్సరీ నీ పరిశీలించగా నర్సరీ యొక్క నిర్వహణ బాగా లేదు అని కలుపు మొక్కలు ఎక్కువగా వున్నాయని, మొక్కల ఏదుగుదల సరిగా లేదు అని ఇంకా కొన్ని బాగులలో మొక్కలు రాలేదని, నర్సరీ నిర్వహణ సరిగా లేదు అని అసంతృప్తి వ్యక్తం చేశారు.

తరువాత రాయకోడ్ లో క్రీడా ప్రాంగణం స్తలం పరిశీలిస్తూ పక్కనే వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ సంగారెడ్డి లో మీటింగ్ కు వెళ్లారని తెలుపగా శ్రీమతి గాయత్రి దేవి, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ కి ఇక ముందు డాక్టర్ ల మీటింగ్ లు మధ్యాహ్నం రెండు తరువాత మాత్రమే పెట్టాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం డాక్టర్ కు మెమో జారీ చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఎక్కువ మంది సిబ్బంది లీవ్ లో వుండడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఆరోగ్య కేంద్రం 25 గంటలు పనిచేస్తుంది కావున ఆరోగ్య కేంద్రం నిర్వహణ సరిగ్గా లేదు ఆని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తరువాత ఇటికేపల్లి గ్రామం లో మన ఊరు మన బడి లో భాగం గా ప్రాథమిక ఉన్నత పాటశాల లో జరుగుతున్న పనులు పరిశీలించారు. సాధ్యమైన తొందరగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

రైతులు విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు వహించాలి

--వ్యవసాయ సంచాలకులు ఎడిఏ భాస్కర్, ఏవో అనూష

రాజన్న సిరిసిల్ల, జూన్ 7 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని పలు పట్టిలైసెర్ షాపులలో మంగళవారం వ్యవసాయ సంచాలకులు ఎడిఏ భాస్కర్, ఈవోలు అనూష ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను విక్రయాలు చేపట్టాలని షాపు నిర్వాహకులకు సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరి బిల్లులు తీసుకోవాలని, డీలర్లు రైతులకు బిల్లులు ఇవ్వాలని తెలిపారు. అధిక ధరలకు అమ్మినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు లైసెన్స్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. లైసెన్స్ లేని డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోకూడదని అన్నారు.

ప్రకృతితో మమేకమై మనుగడ సాగించాలి

హైదరాబాద్, జూన్ 7: ప్రకృతితో మమేకమై మనుగడ సాగించడం భారతీయ సంస్కృతిలో భాగమని అటవీశాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సనత్‌నగర్‌లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అటవీ శాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈపీటీఆర్ఐ డీజీ వాణీప్రసాద్, పీసీబీ సభ్య కార్యదర్శి నీతూ ప్రసాద్‌లతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పీసీబీ కార్యాలయంలో మొక్కలు, వాటి పెంపకానికి ఉపయోగపడే పరికరాలకు సంబంధించిన స్టాళ్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు సీఎం కేసీఆర్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా 250 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు చెప్పారు. ఈ సంవత్సరం కూడా 19 కోట్ల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూ పొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీబీ అప్పీలేట్ అథారిటీ చైర్మన్ ప్రకాశ్‌రావు, స్టాండింగ్ కౌన్సిల్ శివకుమార్, ఆనంద్‌రావు, కృష్ణారెడ్డి, సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని జవహర్ బాలభవన్, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ చాటిన వారికి మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డి బహుమతులను అందజేశారు. అదేవిధంగా పరిశ్రమల నిర్వహణలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్న సంస్థల యాజమాన్యాలను మంత్రి అవార్డులతో సత్కరించారు.

శిక్షణ పూర్తి చేసుకున్న ట్రాన్స్ జెండర్లకు సర్టిఫికెట్ల పంపిణీ

హైదరాబాద్, జూన్ 7: స్వశక్తితో అభివృద్ధిలో అన్నింటా పురోగతి సాధిస్తున్న తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నదని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శేరి లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళల టూ వీలర్ డ్రైవింగ్ ట్రాక్‌ను, ఆవరణలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును విప్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ సహా అధికారులతో కలిసి మంత్రి సత్యవతి సోమవారం ప్రారంభించారు.

అనంతరం, జ్యూట్ బ్యాగ్‌ల తయారీలో శిక్షణ పూర్తి చేసుకున్న ట్రాన్స్ జెండర్లకు సర్టిఫికెట్ల పంపిణీ, శిక్షణ పూర్తి చేసుకున్న 64 మంది మహిళలకు రోటరీ క్లబ్ సౌజన్యంతో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనతి కాలంలోనే తెలంగాణ స్వశక్తితో ఆర్థికంగా నిలదొక్కుకుంటూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో పురోగమిస్తున్నదని తెలిపారు. మహిళా అభ్యున్నతికి సీఎం కేసీఆర్ చేపడుతున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు స్వయం ఉపాధికి ఊతమిచ్చేలా పలు శిక్షణలను అందిసున్నట్లు, వాటిని సద్వినియోగపరుచుకుని ముందడుగు వేయాలని ఆమె ఆకాంక్షించారు.

విప్ గాంధీ మాట్లాడుతూ, కల్యాణ లక్ష్మి, అమ్మ ఒడి, కేసీఆర్ కిట్, ఆరోగ్య శ్రీ వంటి మహిళా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేషన్ చైర్మన్ ఆకుల లలిత, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ కేఆర్‌కే లక్ష్మి, మహిళా కార్పొరేషన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సబిత, జిల్లా మేనేజర్ లక్ష్మి కుమారి, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పార్టీ నేతలు, మహిళా ప్రతినిధులు

వ్యాధులపై అప్రమత్తం కావాలి

హైదరాబాద్, జూన్ 7: అలెర్జీ సంబంధిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సరైన సమయంలో చికిత్స తీసుకోవాలని కామినేని హాస్పిటల్స్ సీవోవో డాక్టర్ గాయత్రి కామినేని సూచించారు. కింగ్‌కోఠి కామినేని దవఖానలో అంతర్జాతీయ అలెర్జీ వారోత్సవాలలో భాగంగా సోమవారం దవాఖానలో నూతనంగా నెలకొల్పిన అలర్జీ, ఇమ్యూనాలజీ విభాగాన్ని డాక్టర్ గాయత్రి కామినేని ప్రారంభించారు.

అనంతరం, ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ దేశంలోని ప్రాణాంతక నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులలో అలెర్జీ ఒకటి అన్నారు. సుమారు 30 కోట్ల మంది భారతీయులు వివిధ రకాల అలెర్జీలతో బాధపడుతున్నారని వెల్లడించారు. అలర్జీ, ఇమ్యూనోలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి తరువాత అలెర్జీల ప్రభావం విపరీతంగా పెరిగిందని పేర్కొన్నారు. అత్యుత్తమ చికిత్స అందించాలనే లక్ష్యంతో నూతనంగా ఈ విభాగాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. కింగ్‌కోఠి కామినేని హాస్పిటల్ శాఖ సీవోవో డాక్టర్ ఆదిత్య పాల్గొన్నారు.

ఈ నెల 10న ప్రారంభం కానున్న కళా సేవా సంస్థకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

రాజన్న సిరిసిల్ల, జూన్ 7 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబును మంగళవారం ప్రముఖ కళాకారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిరుపేద కళాకారుల కోసంఈ నెల 10న ప్రారంభం కానున్న కళా సేవా సంస్థకు ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు, నటుడు, డాన్సర్ మారం ప్రవీణ్ కుమార్ (పప్పి), కన్వీనర్లు కళాకారుల జేఏసీ నియోజకవర్గ ఇన్చార్జి యెల్ల పోశెట్టి, సోమినేని బాలు, మానువాడ లక్ష్మీనారాయణ, విజయ్ యాదవ్, వెంపటి సంతోష్ కుమార్, వెదిరె రవి, ఆడెపు చందులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన

-18వ వార్డు కౌన్సిలర్ కొండ పావని

-ఎంపీపీఎస్ బడిలో పిల్లలను చేర్పించాల్సిందిగా సూచన

రాజన్న సిరిసిల్ల, జూన్ 7 (నేటినిజం ప్రతినిధి):ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలకు నాణ్యమైన విద్యాబోధన లభిస్తోందని18వ వార్డు కౌన్సిలర్ కొండ పావని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కౌన్సిలర్ కొండ పావనితో ఎంపిపిఎస్ ఉద్యోగులు సమావేశమయ్యారు. వార్డులో ఉన్నటువంటి పిల్లలని ఎంపీపీఎస్ బడిలో చదివే చొరవ తీసుకోవాలనిఉపాధ్యాయులు కౌన్సిలర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కౌన్సిలర్ పావని బడి బాట కార్యక్రమంలో భాగంగా వార్డులోని ప్రతీ ఇంటికి నేరుగా వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు దిశా నిర్దేశాన్ని చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతాను ఉపాధ్యాయులు సైతం చాటిచెప్పడంపై వారికి కౌన్సిలర్ కొండ పావని అభినందనలు తెలిపారు.

గ్రూప్- 2, 3,4, డీఎస్సీ, గురుకులాల ఉద్యోగ పరీక్షలకు ఉచిత శిక్షణ

హైదరాబాద్, జూన్ 7:గ్రూప్ 2, 3,4, డీఎస్సీ, గురుకులాల ఉద్యోగ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే వారికి బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్స్ డైరెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాకేంద్రాల్లోని బీసీ స్టడీ సర్కిళ్లలో ఈ ఉచిత శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

గ్రూప్- 2,3,4 ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీలో ఫస్ట్‌క్లాస్‌లో, డీఎస్సీ, గురుకులాలకు దరఖాస్తు చేసుకునేందుకు 60శాతం మార్కులతో బీఈడీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 5లక్షల లోపు ఉండాలని సూచించారు. దరఖాస్తులను హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంలోగల టీఎస్ బీసీ స్టడీ సర్కిల్‌లో సమర్పించాలని సూచించారు. ఇతర వివరాలకు 040-24071178, 040-27077929లో సంప్రదించాలన్నారు.

పల్లె ప్రగతితోనే గ్రామాల అభివృద్ధి దశలవారీగా సమస్యలు పరిష్కారం

మహబూబాబాద్, జూన్ 6, (నేటినిజం ప్రతినిధి): :సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుమహబుబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని చోక్లా తండా నుండి గురిమెల్ల వరకు 1 కోటి 75 లక్షల రూపాయల వ్యయంతో బిటి రోడ్డు పనులకు ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్ తదితరులతో కలిసి రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. బయ్యారంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు ఓవర్ హెడ్ ట్యాంకుని ప్రారంభించారు. గంథం పల్లిలో సీసీ రోడ్ల ను ప్రారంభించారు. అనంతరం కొత్త పేటలో చెక్ డ్యాం ను ప్రారంభించారు. సాయంత్రం కాచన పల్లి పరిధిలోని రామన్నపేటలో బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోని తెలంగాణ గ్రామాలు నేడు పల్లె ప్రగతితో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ప్రతి ఊరిలో సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరించి, సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై, తమ తమ గ్రామాలను తీర్చిదిద్దుకోవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. పల్లె ప్రగతితో నేడు గ్రామాలు కళకళలాడుతున్నాయన్నారు. ఏ సమస్య ఉన్నా ప్రజలు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చెబుతున్నారని, దీంతో వెంటనే పరిష్కారం అవుతున్నాయని అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని, సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో చిరుతపులి సంచారం

మెదక్, జూన్ 4 (నేటినిజం ప్రతినిధి):హవేళిఘణపూర్ మండలంలో సోమవారం చిరుతపులి సంచారం చేస్తుండగా హవేళిఘణపురం పోలీసులు నైట్ పెట్రోలింగ్ వెళ్లే సమయంలో గాజురెడ్డిపల్లి, సర్దన దారిలో చిరుతపులి సంచరిస్తున్న ఈ సమయంలో పోలీస్ సిబ్బంది సెల్ ఫోన్‌లో చిత్రీకరించి బూర్గుపల్లి, గాజురెడ్డిపల్లి, సర్దన, జక్కన్నపేట గ్రామాల వాట్సాప్ గ్రూపులలో ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మెదక్ డీఎఫ్‌వో రవిప్రసాద్ మాట్లాడుతూ చిరుతపులి సంచరిస్తున్నట్లు గుర్తించామన్నారు. ప్రజలు రాత్రి సమయంలో బయట తిరగవద్దని ఆయన తెలిపారు. చిరుతపులి ప్రాంతానికో ఒకే దగ్గర మాటు వేసుకొని ఉండదని దాని ఆహారం కోసం కొత్తకొత్త ప్రాంతాలకు వెళుతుందని ఆయన తెలిపారు.

రాత్రి సమయంలో బైకులపై కానీ కాలినడకన వెళ్లే వారు కానీ అడవి ప్రాంతంలో ఉన్న గ్రామాల వ్యవసాయదారులు పొలాల వద్దకు ఇద్దరు ముగ్గురు కలిసి వెళ్లాలని సూచించారు. గతంలో కూడా ఈ గ్రామాలలో చిరుతపులి వాటి పిల్లలు అంతరించి వెళ్లాలని చాలా మంది వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేవారు. అటవీశాఖ అధికారులకు తెలిపారని గుర్తు చేశారు. ఈ ప్రాంతం నుండి కొత్త ప్రాంతానికి వెళ్లే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. రాత్రి పూట వ్యవసాయ బోర్ల వద్ద ఎవరు కరెంటు పెట్టరాదని సంఘటన ఏదైనా దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

మేయర్ కొబ్బరికాయ కొట్టి ఏడాది..

-47వ డివిజన్ లో రోడ్డు నిర్మాణమేది..

-యూత్ కాంగ్రెస్ నేత అబ్దుల్ రహ్మాన్ విమర్శ

సాక్షాత్తు మేయర్ కొబ్బరి కాయ కొట్టి ఏడాది కాలం పూర్తయిన నగరంలోని 47 వ డివిజన్ లో రోడ్డు నిర్మాణం అసలు మొదలు కాలేదని 47వ డివిజన్ కాంగ్రెస్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్ ఎద్దేవాచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా నిలిచిపోయిన స్మార్ట్ సిటీ పనులను సి సి రోడ్డు నిర్మాణ పనులను డ్రైనేజీ నిర్మాణ పనులను అద్వానంగా ఉన్న రోడ్ల వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాలని కోరడం జరిగిందన్నారు.

ఇంటి నెం. 1-1-24 నుండి 96 వరకు గల ప్రాంతంలో సి సి రోడ్డు నిర్మాణం కొరకు సంవత్సరం క్రితం నగర మేయర్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన పనులు శిలాఫలకానికే పరిమితమయ్యాయన్నారు. రాబోయే వర్షాకాలంలో గాయత్రి నగర్ లోని పలు ప్రాంతాల్లో వీధులు, వర్షపు నీటితో మునగడం వల్ల, నిలిచిపోయిన నీటి వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉన్నందున వెంటనే ఆయా ప్రాంతాల్లో పనులు ప్రారంభించేలా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ ను రెహ్మాన్ కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ కార్యదర్శి దన్ను సింగ్, సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మొహమ్మద్ ఆమెర్ పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జెడ్పి చైర్మన్ ఆకస్మిక తనిఖీ

రాజన్న సిరిసిల్ల, జూన్ 7 (నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసి, పలు సమస్యలపై స్పందించి, త్వరితగతిన పరిశ్కారానికి కృషి చేస్తానని తెలియచేశారు.

మంత్రి వర్యులు కె తారకరామరావు సూచనలతో ఆసుపత్రిపై అంతస్తులో 20 పడకలతో డేడికేటెడ్ పీడియాట్రిక్సెంటర్ ను 35 లక్షలతో నిర్మిస్తున్న విభాగాన్ని పరిశీలించినారు. నిమ్స్ సహకారంతో ఈ ఐయుసి ద్వారా గత నెల లో 90 మంది రోగులకు ఉత్తమమైన సేవలు అంధించడమైందన్నారు.ఇందులో బాగంగా 30-40 లక్షలతో ఆధునాతన పరికరాలను అందజేశారు. నిర్మాణంలో వున్న కంటి సంబందింత ఆపరేషన్ల. ఆప్తమిక్ ఓటిని పరిశీలించినారు. మంత్రి కేటీఆర్ సహకారంతో అత్యదునిక పరికరాలైన వెంటిలేటర్స్ , ఐసియు, ఆప్తమిక్, ఈ ఐసియు, లాబీ పరికరాలు (30 లక్షలు), సి -ఆర్మ్, మచిన్ (ఓటి), సిటీ స్కాన్ లను సిరిసిల్ల జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకరావడం జరిగిందన్నారు. ఆసుపత్రి లో నార్మల్ డెలివరీలను 30 శాతం నుండి 60 శాతానికి పెంపొందినీచుటకు గాను సరైన సూచనలు ప్రెగ్నెంట్ ఉమెన్స్ కు ఇచ్చుటకు గాను ఇద్దరి కౌన్సిలర్ లను జిల్లా కలెక్టర్ గారి నిధుల ద్వారా నియమించడమైందన్నారు.

మంత్రి కేటీఆర్ జిల్లా ఆసుపత్రి అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, అవసరమైన డాక్టర్లను జిల్లాకు తీసుకువచ్చి, జిల్లా ప్రజలకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లాని ఆరోగ్య జిల్లాగా తీర్చడానికి అహర్నిశలు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మురళిధర్ రావు, ఆర్ఎంఓ శ్రీను, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

35 ఏళ్ళ కరాటే శిక్షణకు దక్కిన అరుదైన గౌరవం

-ఇంటర్నేషనల్ అవార్డుతో మన్నాన్ ను సత్కరించిన గ్లోబల్ వరల్డ్ రికార్డ్ సంస్థ

-మన్నాన్ శిక్షణలో వేలాదిమంది విద్యార్థులకు బంగారు పతకాలు

-అమ్మాయిలకు ప్రత్యేకంగా ఆత్మరక్షణ శిక్షణ

-ఎంతోమందిని బ్లాక్ బెల్ట్ హోల్డర్స్ గా తీర్చిదిద్దిన ఘనత

రాజన్న సిరిసిల్ల, జూన్ 6 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ ఒకినావ మార్షల్ ఆర్ట్ అకాడమి ఫౌండర్, సీనియర్ జర్నలిస్టు ఎం ఏ . మన్నాన్ కు అరుదైన గౌరవం దక్కింది.

35 ఏళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో వేలాదిమంది ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చినందుకు గుర్తింపుగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన గ్లోబల్ వరల్డ్ రికార్డ్ వారు ఆదివారం బెంగుళూరులోని బెంగళూరు యూనివర్సిటీ జ్ఞానమందిరంలో జరిగిన కార్యక్రమంలో ఎం.ఏ మన్నాన్ కు బ్రూస్ లీ ఆల్ మార్షల్ ఆర్ట్స్-2022 ఉత్తమ ఇంటర్నేషనల్ అవార్డు ఇచ్చి సత్కరించింది.

మన్నాన్ శిక్షణలో వేలాదిమంది విద్యార్థులు కరాటేలో జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి స్వర్ణ, రజత , కాంస్య పతకాలు సాధించి తమతమ ప్రాంతాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు.

కరాటేలో విద్యార్థులకు ఎన్నో మెలుకవలు, నైపుణ్యాలు నేర్పి వారిని శారీరకంగా, మానసికంగా దృఢపరిచి ఆత్మస్థైర్యాన్ని నింపారు. వేసవి సెలవుల్లో ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమి ద్వారా ఉచిత కరాటే శిక్షణలు ఇచ్చి, కారటేపై ఆసక్తి కనబరిచారు. దీంతో ఆయన సేవలను గుర్తించి బెంగుళూర్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ చైర్మన్ కేకే అమర్నాథ్, ప్రొఫెసర్ డా. పిసి కృష్ణ స్వామి, ఎన్సీసీ అమలు అధికారి, జాతీయ సేవా పథకం యువజన సాధికారికత క్రీడా విభాగం డాక్టర్ పూర్ణిమా జోగి, గ్లోబల్ రికార్డ్ సంస్థ చైర్మన్ ఎస్ శాంత, వైస్ ప్రెసిడెంట్ ఎన్ పూజా, డైరెక్టర్ ప్రణీతలు ఇంటర్నేషనల్ అవార్డును అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ ఎం ఏ .మన్నాన్ మాట్లాడుతూ... తన జీవితంలో కొంత సమయాన్ని సమాజ శ్రేయస్సును కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు కరాటే శిక్షణ ఇచ్చుటలో తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధుల, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయుల సహకారం మరువలేదని అని అన్నారు.

తాను వెళ్తున్న దారి గుర్తింపు కోసమో, అవార్డ్స్ కోసమో కాదని, సమాజ సేవ చేయడంలో ఉన్న ఆనందం కోసమని అన్నారు.

సమాజ సేవ చేయటం ప్రతీ ఒక్కరి బాధ్యత అని, సమాజ సేవ తనకి ఆత్మ సంతృప్తిని ఇస్తుందని అన్నారు. ఇలాంటి పురస్కారాలు తన భాద్యతని మరింత పెంచుతాయని తెలిపారు. ఇట్టి అవార్డు సమాజ సేవకులకు అకింతం చేస్తున్నానని అన్నారు. తనను గుర్తించి బ్రూస్ లీ ఆల్ మార్షల్ ఆర్ట్స్ అవార్డుని అందించిన గ్లోబల్ వరల్డ్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈనెల 12న హజ్ యాత్రికుల వ్యాక్సినేషన్ క్యాంపు విజయవంతం చేయండి...

-తెలంగాణ హజ్ కమిటీ మెంబర్లు.. సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఇర్ఫాన్ ఉల్ హఖ్ పిలుపు

కరీంనగర్ , జూన్ 7(నేటినిజం ప్రతినిధి): ఈనెల 12న నగరంలోని హుస్సేనీపుర నేషనల్ ప్యాలెస్ లో తెలంగాణ హజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా హజ్ యాత్రికుల కోసం వ్యాక్సినేషన్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హఖ్ తెలిపారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ క్యాంపు కేవలం హజ్ యాత్రికుల సౌకర్యార్థం మాత్రమే ఏర్పాటు చేయబడిందన్నారు. హజ్ కమిటీ తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్, పౌర సరఫరాల మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ బోయినిపల్లి వినోద్ కుమార్ లు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కేవలం హజ్ యాత్రికులు మాత్రమే హాజరై హజ్ కమిటీ సేవలు, సౌకర్యాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.

ఆన్‌లైన్‌లో విరాళాలు అందించేందుకు విలక్షణమైన Milaap 360ను అందుబాటులోకి తీసుకు వచ్చిన Milaap

హైదరాబాద్, జూన్ 7: భారతదేశపు మొట్టమొదటి "ఆల్-ఇన్-ఒన్" డిజిటల్ నిధుల సేకరణ పరిష్కారంఓతిత్రీజీజీజూ 360ను ప్రారంభించామని ఓతిత్రీజీజీజూ.నీతీణ ప్రకటించింది. ఈ నూతన ప్లాట్‌ఫారం ద్వారా వ్యక్తులు, సంస్థలకు అవసరమయ్యే విరాళాలు, టికెటింగ్, లైవ్ స్ట్రీమింగ్, లక్కీ డ్రాలు, ప్రతిజ్ఞలు తదితర వివిధ రకాల ఎంగేజ్‌మెంట్లకు సంబంధించిన వివిధ సాధనాలను ఉపయోగించి నిధుల సేకరణకు ఒక ఇంటరాక్టివ్ మాధ్యమాన్ని ఓతిత్రీజీజీజూఅందిస్తుంది.

గ్లోబల్ డిజిటలైజేషన్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఆలోచనాత్మకంగా ఇచ్చే విరాళాలను, సహాయం చేసే విధానాలను గణనీయంగా మార్చింది. వృత్తిపరమైన బాధ్యతల నుంచి చాలా వ్యక్తిగతమైన ఎంగేజ్‌మెంట్‌ల వరకు- ప్రజలు దాదాపు అన్నింటికీ ఆన్‌లైన్ మాధ్యమాన్ని ఇష్టపడుతున్నారు. మరీ ముఖ్యంగా మహమ్మారి సమయంలో, నిధుల సేకరణ అనేది డ్రైవింగ్ క్యాంపెయిన్ల పరంగా మరియు దాతలు ఒక కారణానికి కట్టుబడి ఉండేందుకు కారణాల పరంగా సరికొత్త కోణాన్ని చూపించింది. నిర్వాహకులు లైవ్ స్ట్రీమింగ్, ఆన్‌లైన్ వేలం, ప్రతిజ్ఞలు, సవాళ్లు, సేకరణలు మరియు తదితరాల ద్వారా వర్చువల్ కచేరీలుగా టైమ్- టెస్టెడ్ ఆఫ్‌లైన్ నిధుల సేకరణ పద్ధతులను ఇటీవలి ఆన్‌లైన్ పోకడలతో అనుసంధానం చేయడం ద్వారా వనరులను సమీకరించుకున్నారు.

అవకాశాలను విస్తృతం చేసుకునేందుకు మరియు దీర్ఘకాలిక అనుభవాన్ని పొందేందుకు ఓతిత్రీజీజీజూ 360అనేది నేటి ఆన్‌లైన్-నేటివ్‌లకు చికాకు రహిత వర్చువల్ విధానంలో నిధుల సేకరణ అనుభవానికి చక్కని భరోసా ఇచ్చేందుకు రూపొందించారు. అదే సమయంలో నిధుల సమీకరణను అమలు చేసే సంప్రదాయ పద్ధతులను సజావుగా ఏకీకృతం చేస్తుంది. ప్లాట్‌ఫారమ్‌లోని ప్రతి నిర్వాహకునికి తమ బ్రాండింగ్, కంటెంట్, లోగో, అవసరాలకు అనుగుణంగా తమ సొంత పేజీని రూపొందించుకునేందుకు ఇది స్వేచ్ఛ ఇస్తుంది. విశ్లేషణల ఆధారంగా తమ పేజీలకు ట్రాఫిక్‌ను ఎలా ఉత్తమంగా నడపాలి అనే దానిపై వారు ప్రాథమిక నిర్ణయాధికారులు అవుతారు.

భారతదేశపు మొట్టమొదటి జీరో-ఫీ క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫారమ్ ఓతిత్రీజీజీజూ.నీతీణసహా వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు అనోజ్ విశ్వనాథన్ దీని గురించి మాట్లాడుతూ, "నిధుల సేకరణకు గాలా ఈవెంట్‌లను నిర్వహించేందుకు సుదీర్ఘమైన ప్రణాళిక, వనరులు మరియు స్థలం అవసరం. నిర్వాహకులు ఇప్పటికీ దీనికి సంబంధించి, దాతలకు విజ్ఞప్తి చేస్తున్నప్పుడు చాలా అనిశ్చితులు ఎదుర్కొనవలసి వస్తోంది. "కస్టమర్-సెంట్రిక్ సొల్యూషన్స్‌ను ముందుకు తీసుకురావాలని విశ్వసించే బ్రాండ్‌గా ఓతిత్రీజీజీజూ 360, నిరంతరం మారుతున్న ఈ ప్రపంచంలో విజయవంతమైన నిధుల సమీకరణలను సౌకర్యవంతమైన, అధునాతనమైన మరియు వేగవంతమైన పద్ధతిలో నడిపించేందుకు నిర్వాహకులు మరియు దాతల కోసం ఒక సమగ్ర పరిష్కారాన్ని అందిస్తోంది" అని వివరించారు.

మరణించిన వారి అవయవదానం చేయించేందుకు మరియు అవయవ మార్పిడి రంగంలో ప్రఖ్యాతి చెందిన మోహన్ ఫౌండేషన్, తమ విభిన్న కార్యకలాపాల కోసం మిలాప్ 360లో ఫండ్ రైజింగ్‌ను ప్రారంభించిన మొదటి సంస్థల్లో ఒకటిగా ఉంది. లాభాపేక్షలేని ఈ సంస్థ దేశవ్యాప్తంగా అవయవ దానం గురించి ప్రజలను ప్రోత్సహించేందుకు అవిశ్రాంతంగా శ్రమిస్తోంది. మోహన్ ఫౌండేషన్ దేశీయ డైరెక్టర్ లలిత రఘురామ్ మాట్లాడుతూ, "ఈ ఏడాది, ప్రాణాలను కాపాడుతున్న 25వ వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాము మా పని ద్వారా అనేక లక్షల మందిని కాపాడాలని కోరుకుంటున్నాము. దీనికి మిలాప్ 360 భాగస్వామి కావడం సంతోషంగా ఉంది. ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రతి ఒక్కరూ తమ అవయవ దానానికి సంబంధించి ప్రతిజ్ఞ స్వీకరించవచ్చు, ఆర్గాన్ డొనేషన్ దానం అంబాసిడర్ ప్రోగ్రామ్ ద్వారా వాలంటీర్‌గా మారవచ్చు మరియు లక్షలాది మంది అనుదాన్ కార్యక్రమాలను చేరుకునేందుకు ఈ కార్యక్రమానికి ఉదారంగా విరాళం ఇవ్వవచ్చు. దయచేసి మా కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం ద్వారా "జీవితాన్ని రక్షించే అవయవం లేక భారతీయులు ఎవరూ చనిపోరు" అని పేర్కొన్నారు. 6,52,000+ ప్రాజెక్ట్‌ల కోసం రూ.2000 కోట్లకు పైగా విరాళాలు అందించింది. గత 11 ఏళ్లుగా, భారతదేశంలోని ప్రజలు తమ తమ ప్రతిష్టాత్మకమైన కారణాల కోసం నిధులను సేకరించేందుకు, అందించేందుకు అత్యంత ప్రియమైన వేదికగా మిలాప్ ఎదిగింది.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.